18 సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
వ వసంతంలోకి ...
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
సోమవారం 7 ఏప్రిల్ 2025
పేజీలు : 15

# త్వరగా పూర్తి చేయండి: ఈటల ఆదేశం

## నేషనల్ హైవే అంశాలపై సమీక్ష సమావేశం



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 06): మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ మేడ్చల్ నియోజకవర్గ పరిధిలో నేషనల్ హైవే శాఖ పనుల పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. మిగతా 2లో

## హరితానికి నిప్పు ... ఏది కనువిప్పు?

- ఇందూరు గేటు నుండి గోట్లపల్లి మోడల్ స్కూల్ వరకు
- ప్రధాన రహదారికి ఇరు వైపులు అంటుకున్న చెట్లు
- తెలిసిన పట్టించుకోని సంబంధిత అధికారులు
- రూ.లక్షల వ్యయం వృధా



5లో

నిప్పంటించడంతో కింది వరకు కాలిన చెట్టు

## పెద్దసార్ల దగ్గరే...

# పెండింగ్ ఎక్కువ



- ధరణి ఫిర్యాదుల పెండింగ్‌లో రంగారెడ్డి టాప్
- 15.5 వేలకు పైగా పెండింగ్ ఫైల్స్ ఉంటే...
- అందులో 4.4 వేలకు పైగా అడిషనల్ కలెక్టర్ వద్ద,
- 3.3 వేల వరకు ఆర్డీవోల వద్ద పెండింగ్
- అధికారిక రికార్డులు చెబుతున్నది ఇదే.?
- నీరుగారుతున్న ప్రజావాణి ఉద్దేశ్యం
- చెప్పులరిగేలా తిరుగుతున్న ఆర్జీదారులు
- ఎవ్వరికి చెప్పుకోవాలో తెలియక అవస్థలు
- శరా మామూలుగా నేడు ప్రజావాణి కార్యక్రమం

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (ప్రిల్ 06) ప్రజా సమస్యల సత్వర పరిష్కార వేదిక ప్రజావాణి. ప్రజావాణికి వచ్చిన ఫిర్యాదులకు వెంటనే పరిష్కారం చూపాలి : సంబంధిత శాఖల అధికారులకు కలెక్టర్ లేదా అడిషనల్ కలెక్టర్ ఆదేశాలు... ఇది ప్రజావాణి ప్రారంభమైనప్పటి నుంచి శరా మామూలుగా ఉన్నతాధికారుల నుంచి వచ్చే (కొటేషన్) స్టేట్‌మెంట్. కానీ ప్రజావాణిలో ఫిర్యాదు చేయడంతో పాటు స్థానిక మండల అధికారులు మొదలు కొని సంబంధిత జిల్లా ఉన్నతాధికారుల చుట్టూ ఎన్ని ప్రదక్షిణలు చేసినా సమస్యలకు పరిష్కారం మాత్రం లభించడం లేదనేది సగటు ఫిర్యాదుదారు ఆరోపణ. ధరణి పోర్టల్ పుణ్యమా... అని తమ ప్రమేయం లేకుండా పట్టాభూములన్నింటినీ సమస్యల్లోకి నెట్టబడ్డ తీరుకు సంవత్సరాల తరబడి చెప్పులరిగెలా అధికారులు చుట్టూ తిరుగుతున్నా... పరిష్కారానికి మాత్రం నోచుకోవడం లేదనేది బాధితుల ఆవేదన.

***పెండింగ్ జాబితాలో రంగారెడ్డి టాప్***

ధరణి సమస్యలపై వచ్చిన ఫిర్యాదుల పెండింగ్ విషయంలో రాష్ట్రంలోనే రంగారెడ్డి జిల్లా టాప్‌లో ఉంది. రంగారెడ్డిలో 15.5 వేలకు పైగా ధరణి ఫైల్స్ పెండింగ్ ఉండగా... అందులో ఒక్క అడిషనల్ కలెక్టర్ పరిధిలోనే 4.4 వేలకు పైగా పెండింగ్ ఫైల్ ఉన్నట్లు తెలుస్తుంది. ఇక జిల్లాలోని ఆర్డీవోల వద్ద 3.3 వేలు, జిల్లాలోని అన్ని తహశీల్దార్ కార్యాలయాల పరిధిలో కలిపితే... 6.8 వేల పైచిలుకు ఫైల్స్ పెండింగ్‌లో ఉన్నట్లు తెలు స్తోంది. జిల్లాలో రెవెన్యూ విభాగానికి చెందిన అడిషనల్ కలెక్టర్ పోస్ట్ ఖాళీగా ఉండడం కూడా ఈ పరిస్థితికి ఒక కారణం అయినప్పటికీ... ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఉన్నతాధికారులు ప్రత్యామ్నాయం చూడాల్సి ఉందనేది వాస్తవం. అయితే తమ ఫైల్ ఏ అధికారి వద్ద ఉన్నదనే విషయం తెలియక అటు మండల కార్యాలయం చుట్టూ... ఇటు ఆర్డీవో ఆఫీసు చుట్టూ ప్రదిక్షిణలు చేయాల్సి వస్తుందని సగటు ఆర్జీదారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏళ్ల తరబడి కార్యాలయాల చుట్టూ తిరుగుతున్న తమకు ఊరట లభించడం లేదని ఫిర్యాదుదారు నిట్టూర్చుతున్నారు. ఎక్కడికి వెళ్లినా మీ ఫైల్ మా పరిధిలో లేదనే సమాదానంతో విసుగుపోతున్న ప్రజలు తమకున్న ఏకైక పెద్దదిక్కు కలెక్టర్ గారికి చెప్పుకునేందుకు ప్రజావాణికి ఫిర్యాదు చేసుకొని ఉన్నతాధికారుల వైపు ఆశగా చూడడం తప్పా చేసేదేమీ లేదంటున్నారు. కానీ పెండింగ్‌లో ఉన్న మొత్తం ఫైల్స్‌లో ఉన్నతాధికారుల వద్దనే పెద్దమొత్తంలో పెండింగ్‌లో ఉంటే ఇక కిందిస్థాయి అధికారుల వద్దకు తిరుగుతున్న తమకు పరిష్కారం ఎలా లభిస్తుందనేది ఆర్జీదారు ప్రశ్న. మిగతా 2లో

## శ్రీరామ నవమి వేడుకల్లో పాల్గొన్న స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



వికారాబాద్, మేజర్ న్యూస్ (ఎప్రిల్ 06): శ్రీరామ నవమి సందర్భంగా వికారాబాద్ పట్టణంలోని శ్రీరామాలయంలో జరిగిన సీతారాముల కళ్యాణ మహోత్సవంలో భక్తులతో కలిసి తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి, వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ పాల్గొన్నారు. సీతారాముల కల్యాణం కన్నుల పండుగగా జరుగుతుండగా గ్యాక్ ట్రస్టి గడ్డం అనన్య, ప్రజాప్రతినిధులు, నాయకులు, భక్తులతో కలిసి కూర్చొని శ్రీ సీతారాముల కల్యాణ వైభోగాన్ని కనులారా తిలకించారు. ఈ సందర్భంగా వికారాబాద్ నియోజకవర్గ, జిల్లా ప్రజలందరికీ స్పీకర్ ప్రసాద్ కుమార్ గారు శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలుపుతూ, శ్రీరాముడి ఆశీస్సులతో ప్రజలందరూసుభిక్షంగా, సంతోషంగా అష్టైశ్వర్యాలతో ఉండాలని కోరుకున్నారు.

# సీతారాముల కల్యాణోత్సవాల్లో పాల్గొన్న ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం

★ పార్టీ శ్రేణులతో కలిసి వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్న చీఫ్ విప్ పట్నం



తాండూరు మేజర్ న్యూస్ (ఏప్రిల్ 06): శ్రీరామనవమి కల్యాణోత్సవం సందర్భంగా ఆదివారం నాడు రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి తాండూరు పట్టణం తోపాటు నియోజకవర్గంలోని వివిధ చోట్ల జరిగిన కల్యాణోత్సవాల్లో పాల్గొన్నారు. పార్టీ శ్రేణులు పలువురితో కలిసి ఉదయం నుంచి సాయంత్రం వరకు వివిధ దేవాలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.పట్టణంలోని పాత తాండూరు,స్టేషన్ హనుమాన్, సీసీఐ కాలనీ,మాల్రెడ్డి పల్లి,ఇందిరా నగర్,సాయిపూర్,ఆదర్శ నగర్, తదితర చోట్ల జరిగిన శ్రీరామనవమి వేడుకల్లో పాల్గొన్నారు,అలాగే ఈ సెగ్మెంట్ లోని జుంటిపల్లి, తట్టేపల్లి తోపాటు పలు చోట్ల ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి రెండు రోజుల నుంచి తాండూరు ప్రాంతంలో ఏర్పాటు చేసిన వివిధ కార్యక్రమాలల్లో జోరుగా పాల్గొంటున్నారు.వివిధ ఆలయాల దగ్గర మహేందర్ రెడ్డి ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమాలల్లో పార్టీ నేతలు:కరణం పురుషోత్తం రావు,ఇందూరు ప్రకాష్,జి.రవీందర్,రఘు,భగవాన్,నారాయణ గౌడ్,గేమ్యా నాయక్ ,తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ నూతన జెండా ఆవిష్కరణ

★ జెండా ఆవిష్కరణలో పాల్గొన్న కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, చేవెళ్ల ఎంపీ,అందెల



బాలాపూర్ మేజర్ న్యూస్( ఏప్రిల్ 06): భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని భారతీయ జనతా పార్టీ నూతన జెండా ఆవిష్కరణ లో కేంద్ర మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి తోపాటు నియోజకవర్గ ఇన్చార్జి అందెల శ్రీరాములు బిజెపి శ్రేణులతో కలిసి జెండా ఆవిష్కరిం చారు. మహేశ్వరం నియోజకవర్గంలోని మిగతా 2లో

# మండలంలో ఘనంగా శ్రీరామ నవమి వేడుకలు

**- రామనామ స్మరణతో మారుమోగిన అప్ప రెడ్డి గూడా హనుమాన్ దేవాలయ ప్రాంగణం - అప్పారెడ్డి గూడలో ఆకట్టుకున్న సత్య హరిచంద్రుని నాటకం - సీతారాముల కళ్యాణ వేడుకలను తిలకించి తరించిన భక్తులు**







మొయినాబాద్ మేజర్ న్యూస్( ఏప్రిల్ 16 ) మొయినాబాద్ మున్సిపాలిటీ.మండలంలోని అన్ని గ్రామాల్లో శ్రీరామనవమి వేడుకలు కనుల పండుగగా జరిగాయి అన్ని గ్రామాలతో పాటు అప్ప రెడ్డి గూడా గ్రామంలో ఆంజనేయ స్వామి దేవాలయం దగ్గర ఆదివారం రోజు సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. దేవాలయం ఆవరణలో మామిడాకు తోరణాలు మర్రి ఆకులతో పందిరి వేసి పూలతో అలంకరించడం,ఎక్కడ చూసినా శ్రీరామనామ స్మరణతో ఆంజనేయస్వామి దేవాలయం ప్రాంగణం మార్మోగింది.అదే విధంగా సీతారాముల కల్యాణ వేడుకలు ఘనంగా జరిగాయి ఈ సందర్భంగా అప్పారెడ్డి కూడా లోని గ్రామ పెద్దలు వలికే పాండు కుమ్మరి ఆంజనేయులు కావలి సుధాకర్ వలికే వెంకటేశం జీవి శ్రీనివాస్ గౌండ్ల శీను భవాని శ్రీనివాస్ కురువ యాదయ్య కురువ శ్రీనివాస్ ఉరడి ఆంజనేయులు గౌండ్ల కృష్ణ మాట్లాడుతూ గ్రామాల్లో టీవీలో కరెంటు లేని రోజుల నాటి నుండి తరతరాలుగా అప్పారెడ్డి కూడా గ్రామంలో శ్రీరామనవమి కి ముందు రోజు రాత్రి ఏదో ఒక పౌరాణిక నాటకాలు ప్రదర్శించడం జరుగుతుందని అన్నారు శ్రీరామనవమికి గ్రామంలోని ప్రతి ఆడపడుచులను శ్రీరామనవమి తిలకించేందుకు పిలుసుకొని ఇండ్లలో పండుగలు చేసి పెట్టి శ్రీరామనానికి ముందు రోజు పౌరాణిక నాటకాలను తిలకించి ఉదయాన్నే గ్రామస్తులు కుటుంబ సభ్యులతో కలిసి అందరూ కుల మతాలకతీతంగా సీతారాముల కళ్యాణం మహెూత్సవంలో పాల్గొనడం జరుగుతుందని వారు తెలిపారు కళ్యాణ మహెూత్సవం తర్వాత సీతారాములను గ్రామం అంతటా ఊరేగిస్తూ గ్రామం నడి మధ్యలో ఉట్లు కొట్టడం మా గ్రామం ప్రత్యేకత అన్నారు మా గ్రామంలో ఈ కంప్యూటర్ యుగంలో కూడా ప్రతి శ్రీరామనవమికి పౌరాణిక నాటకాలు ప్రదర్శించడం జరుగుతుందని అదే మా గ్రామస్తులకు అదృష్టంగా భావిస్తారని వారు అభిప్రాయపడ్డారు ఇలాంటి పౌర పౌరాణిక నాటకాలు వేయడం ద్వారా ఈ కాలం పిల్లలకు గ్రామంలోని కట్టుబాట్లు సాంప్రదాయాలు అలబడుతున్నాయని తెలిపారు

. శ్రీరామనవమి వేడుకలను పురస్కరించుకొని మండలంలోని ప్రతి గ్రామంలో సీతారాముల కల్యాణ వేడుకలను కన్నుల పండువగా నిర్వహించారు. ఈ వేడుకల్లో వందలాది మంది భక్తులు సీతారాముల కల్యాణ వేడుకలకు హాజరయ్యారు. వందలాది మంది భక్తుల సమక్షంలో వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్యన సీతారాముల కళ్యాణ వేడుకలను కమనీయంగా నిర్వహించారు. కళ్యాణ వేడుకల అనంతరం స్వామివారి అక్షింతలను తలపై చల్లుకొని భక్తులు ధరించారు ఈ సందర్భంగా శ్రీ సీతారాముల కళ్యాణ వేడుకలకు హాజరైన భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అన్ని గ్రామాల్లోనూ మాజీ సర్పంచ్ లు ఎంపీటీసీలు గ్రామస్తులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బీజేపీ పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 06) : మండల కేంద్రంలో బీజేపీ, బిజెవైఎం ఆధ్వర్యంలో బిజెపి పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో ఏర్పాటుచేసిన బిజెపి జెండాను బిజెపి మండల అధ్యక్షులు తిరుమణి రవి గౌడ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షులు రవి గౌడ్ మాట్లాడుతూ బీజేపీ పార్టీ 6-04-1980 వ సంవత్సరంలో అటల్ బిహారి వాజ్‌పై, లాల్ కృష్ణ అద్వానీ ఏర్పాటు చేసి కేవలం రెండు పార్లమెంటరీ స్థానాలను నుండి నేడు దేశాన్ని పాలించే స్థాయినికి ఎదిగి, ఎక్కువ రాష్టాలలో అధికారలో ఉండి, ప్రపంచంలోనే అత్యధిక సభ్యత్వం కల్గిన పార్టిగా ఎదుగడానికి కృషి చేస్తూ నమ్మిన సిద్ధాంతం కోసం, కష్టపడి పని చేస్తూ, ప్రాణ త్యాగం చేసిన కార్యకర్తలకు పాదాభి వందనాలు తెలుపుతూ వారిని స్మరిస్తూన్నామన్నారు. భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చారిత్రాత్మక నిర్ణయాలతో దేశం అభివృద్ధి చెందుతుంది అని కొనియాడారు. దేశంలోని కోట్లాది మంది ప్రజల ఆశీర్వాదం బీజేపీకి ఉంది అని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు రవి గౌడ్, జిల్లా నాయకులు శానమోని పాండు, పెరుమాళ్ళ రాజు, యువమోర్చ రాష్ట్ర నాయకులు నీలకంఠ పాండు, బీజేవైఎం కల్వకుర్తి అసెంబ్లీ కన్వీనర్ పద్మ అనిల్ ముదిరాజ్, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి హరికాంత్, శాంతకుమారి యాదయ్య, నర్సింహా, బీజేవైఎం నాయకులు కటికల శ్రీశైలం యాదవ్, ఈసరి బాలకృష్ణ, బూత్ అధ్యక్షులు తుమ్మ శ్రీను, దుగ్గపురం బాలకృష్ణ, పుట్ట నాగరాజు, వెంకటేష్ నాయక్, నూకం మహేష్, చెన్నయ్య, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సీతారాంపూర్ గ్రామంలో అంగరంగ వైభవంగా సీతారాముల కల్యాణం



షాబాద్ మేజర్ న్యూస్ ( ఏప్రిల్ 06 ) : శ్రీరామనవమిని పురస్కరించుకొని షాబాద్ మండలం సీతారాంపూర్ గ్రామంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయ సన్నిధిలో ఘనంగా నిర్వహించిన సీతారాముల కళ్యాణ మహెూత్సవం లో పాల్గొని, ప్రత్యేక పూజలు నిర్వహించిన చేవెళ్ల స్థానిక శాసనసభ్యులు కాలే యాదయ్య ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... సీతారామచంద్ర స్వామి వారి ఆశీస్సులతో అందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.చేవెళ్ల నియోజకవర్గ ప్రజలందరికీ శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మాజీప్రజాప్రతినిధులు, పెద్ద ఎత్తున భక్తులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రావిర్యలలో పెన్షన్ డబ్బుల కోసం వృద్ధురాలి హత్య

జిల్లేడు- చౌదరి గూడెం. మేజర్ న్యూస్.(. ఏప్రిల్ 7): మండల పరిధిలోని రావిర్యాలా గ్రామానికి చెందిన గోటురి కళావతి మృతి. చౌదరి గూడెం లో పోలీస్ స్టేషన్ లో మృతురాలి కూతురు ఆదివారం నాడుపిర్యాదు అని ఎస్ . ఐ. విజయ్ తెలిపారు. మృతురాలు ఆమె కూతురు మోహి నాభదు మండల ము,. కేతిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన నడ్మింటి మంజుల ఆమె భర్త నర్సిమరెడ్డి లు వచ్చి ఈ రోజు పిర్యదుచేశరు అని ఆయన తెలిపారు. పిర్యాదు లో తన తల్లిని మా అన్న ఎల్లారెడ్డి, వదిన స్వరూప. సుధాకర్ రెడ్డి లు కలసి కొట్టిచంపినట్టు పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోస్టు మార్టం నిమిత్తం షాద్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రి కి పంపించి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ విజయ్ తెలిపారు..

## సీతారాముల కళ్యాణ మహోత్సవం





కొందుర్గు, మేజర్ న్యూస్ ( ఏప్రిల్ 06) : సీతారాముల కళ్యాణ మహోత్సవం కన్నుల పండువగా కొనసాగింది. ఆదివారం కొందుర్గు లక్ష్మీనరసింహస్వామి దేవాలయ ఆవరణలో గ్రామస్తుల ఆద్వర్యంలో శ్రీరామనవమి సందర్బంగా సీతారాముల కాళ్యాణం వేద మంత్రాల సాక్షిగా జరిపించారు. మండల పరిధిలోని ముట్పూర్ శ్రీఆంజనేయస్వామి దేవాలయ ఆవరణలో కమనీయంగా రమణీయంగా శ్రీరామనవమి సందర్బంగా లాలాపేట్, తంగెళ్ళపల్లి, ఆగిర్యాల, వెంకిర్యాల గంగన్న గూడ గ్రామాలలోఅంగరంగా వైభవంగా సీతారాముల కళ్యాణం కనువిందు చేసింది. లోకంలో ధర్మానికి, సోదరాభావానికి, స్నేహం, పితృవాక్యపాలనకు ప్రతీకగా శ్రీరాముడు దైవాన్ని కొలుస్తారు. సీతరాములు వారు నడిచిన మార్గం అందరికీ ఆదర్శప్రాయం. అనంతరం ప్రజలందరికి అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ప్రతి ఒక్కరు జైశ్రీరామ్ అని భక్తితో దేవుడిని కొలిచారు.

## పెద్దసార్ల దగ్గరే...

# పెండింగ్ ఎక్కువ

***మొదటిపేజీ తరువాయి...*** ఎవ్వరికి చెప్పుకోవాలి.?

ప్రస్తుత పరిస్థితుల్లో రెవెన్యూ విభాగంలో క్షేత్రస్థాయి అధికారి అంటే... తహశీల్దార్... ఆ తరువాత ఆర్డీవో. కానీ ధరణి సమస్యలపై ఆన్‌లైన్‌లో ఫిర్యాదు చేసుకున్న చాలా వరకు ఫైల్స్ ఈ ఇద్దరి వద్ద పెండింగ్ లేవని తెలుసు కొని ఆ తరువాత ఎవ్వరిని కలువాలన్నదానిపై ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు. అభం శుభం తెలియని అమాయక సన్న చిన్నకారు రైతులు పడుతున్న వెతలు అన్నీ ఇన్నీ కావు. తమ గోడును కలెక్టర్‌కు చెప్పుకుందామన్నా... కనీస రవాణా సౌకర్యం లేని పరిస్థితిలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ఉండడం. ప్రభుత్వం పెద్దగా ఓ మంత్రికి చెప్పుకుందామన్నా... జిల్లాకు చెందిన మంత్రి లేకపోవడం వంటి పరిస్థితుల్లో అమాయక రైతులు తమ గోడును మీడియాతో వెల్లబోసు కుంటున్నారు. ఈ నేపథ్యంలోనే సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంపై ప్రజలకు విశ్వాసం సన్నగిల్లే అవకాశాలున్నాయి. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ గాని, రంగారెడ్డి జిల్లాకు చెందిన ప్రభుత్వ పెద్దలు కానీ ఉన్నతాధికారుల వద్ద భారీ సంఖ్యలో పెండింగ్‌లో ఉన్న ఆర్జీలకు సత్వర పరిష్కార మార్గం చూపించి తమ సుదీర్ఘ నిరీక్షణకు ముగింపునివ్వాలని ఆర్జీదారులు కోరుకుంటున్నారు.

## త్వరగా పూర్తి చేయండి: ఈటల ఆదేశం

***మొదటిపేజీ తరువాయి...*** తన క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ సమీక్షకు మేడ్చల్ నియోజకవర్గ బీజేపీ మాజీ అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి, నేషనల్ హైవే ప్రాజెక్టు అధికారి దుర్గాప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఘట్కేసర్ జంక్షన్, ఎన్టీపీసీ అండర్ పాస్, అంకుశాపూర్, మైసమ్మగుట్ట అండర్ పాస్‌లపై వివరంగా చర్చ జరిగింది.పనుల పురోగతిపై అధికారుల నుంచి వివరాలు అడిగిన ఈటల, ప్రజలకు అసౌకర్యం కలగకుండా వీలైనంత త్వరగా పనులు పూర్తిచేయాలని ఆదేశించారు. పనులపై ఎక్కడ ఆలస్యం జరుగుతోందో అక్కడ తక్షణమే చర్యలు తీసుకోవాలని సూచించారు.

## భారతీయ జనతా పార్టీ నూతన జెండా ఆవిష్కరణ

***మొదటిపేజీ తరువాయి...*** బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బడంగ్పేట్ గ్రామంలో అన్నపూర్ణ కాలనీ సమీపంలో కార్పొరేషన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి రామిడీ వీర కర్ణ రెడ్డి ఆధ్వర్యం లో నిర్వహించిన భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా చేవెళ్ల పార్లమెంటు సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి సహకారంతో నూతన జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వారు పాల్గొని జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శంకర రెడ్డి, కడారి జంగయ్య యాదవ్, రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు కార్పొరేషన్ నాయ కులు, శక్తి కేంద్ర ఇన్చార్జీలు బూతు అధ్యక్షులు పార్టీ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శామీర్‌పేటలో భారీగా డ్రై గంజాయి పట్టివేత

★ 273 కిలోల గంజాయి, బొలెరో వాహనం, సెల్‌ఫోన్లు, జియో డాంగిల్ స్వాధీనం ★ వివరాలు వెల్లడించిన డీసీపీ కోటిరెడ్డి






శామీర్‌పేట, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 06): హర్యానాకు తరలిస్తున్న భారీ మొత్తంలో ఎండు గంజాయిని శామీర్‌పేట పోలీసులు బాలానగర్ ఎస్‌వోటీ సహకారంతో పట్టుకున్నారు. శామీర్‌పేట ఒఆర్ఆర్ వద్ద వాహన తనిఖీలో 273 కిలోల డ్రై గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనలో ముగ్గురు ముఠా సభ్యులను అరెస్ట్ చేశారు. ఇద్దరు పరారీలో ఉన్నారు.డీసీపీ కోటిరెడ్డి ఆదివారం మీడియాతో మాట్లాడారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం పంజాబ్‌కు చెందిన పర్దీప్‌కుమార్ అలియాస్ అజయ్ శర్మ, హర్యానాకు చెందిన సన్నీ, మనీష్‌కుమార్ అనే ముగ్గురు కలిసి గంజాయి రవాణా చేస్తున్న ముఠాలో సభ్యులు. వీరంతా బోయిన్‌పల్లిలో నివసిస్తూ, ప్యాకర్స్ అండ్ మూవర్స్ ముసుగులో పనిచేస్తున్నారు. ముఠాలో కీలకంగా ఉన్న పర్దీప్‌కుమార్ గతంలో నార్కొటిక్స్ కంట్రోల్ బ్యూరో (ఎన్సీబీ) కేసులో శిక్ష అనుభవించాడు. అతను తన సహచరుడు సాహిల్ (హర్యానా)తో కలిసి ఒడిశాలోని సరఫరాదారు సుభాష్ బిస్వాస్‌తో డీలింగ్‌కి దిగాడు. మార్చి 31న గంజాయిని కొనుగోలు చేసి, ఇంటి సామాగ్రితో కలిపి బాక్సుల్లో ప్యాక్ చేసి బొలెరో వాహనంలో తరలించే ప్లాన్ చేశారు. టీజీ 08 టీ 2653 నెంబర్ గల బొలెరో వాహనంలో, రూట్లు మారుస్తూ, పోలీసుల దృష్టికి రాకుండా జాగ్రత్త పడుతూ ప్రయాణించారు. కమ్యూనికేషన్ కోసం వాట్సాప్ మాత్రమే వాడుతూ, జియో డాంగిల్ ఉపయోగించారు. కానీ, పోలీసులు ముందుగానే పక్కా సమాచారం సేకరించి, ఆదివారం తెల్లవారుజామున శామీర్‌పేట ఒఆర్ఆర్ వద్ద వాహనాన్ని అడ్డగించారు.తనిఖీలో రూ. 95 లక్షల విలువ గల 273 కిలోల ఎండు గంజాయి, రూ. 5 లక్షల విలువ గల బొలెరో వాహనం, 7 సెల్‌ఫోన్లు, రూ. 70 వేల విలువ గల జియో డాంగిల్ స్వాధీనం చేసుకున్నారు. ముగ్గురు నిందితులను అరెస్ట్ చేశారు. ముఠాలో మరో ఇద్దరు సభ్యులు పరారీలో ఉన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.ఈ వివరాలను వెల్లడించిన ప్రెస్‌మీట్‌లో ఎస్‌వోటీ శ్రీనివాస్, సైబరాబాద్ ఎస్‌వోటీ అడిషనల్ డీసీపీ పి. విశ్వ ప్రసాద్, ఏసీపీ రాములు, సీఐలు ఎస్. శ్రీనాథ్, శివకుమార్, డీఐ గంగాధర్, ఎస్ఐలు దశరథ్, హారిక, పరశురామ్ పాల్గొన్నారు.

# ఘనంగా నాగారంలో బీజేపీ ఆవిర్భావ దినోత్సవం

★ నేతల సమక్షంలో జెండా ఆవిష్కరణ, జమిలీ ఎన్నికలపై వ్యాఖ్యలు



కీసర, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 06): నాగారం మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డులో భారతీయ జనతా పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవాన్ని బీజేపీ నాయకుడు జూపల్లి నరేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ జెండా ఎగరవేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్ర రెడ్డి, మున్సిపల్ అధ్యక్షులు నాగరాజు లు హాజరయ్యారు. ఈ సందర్భంగా చంద్రా రెడ్డి మాట్లాడుతూ "సబ్ కా సాత్, సబ్ కా వికాస్" నినాదంతో బీజేపీ అన్ని వర్గాల అభివృద్ధికి కట్టుబడి ఉందని తెలిపారు. జమిలీ ఎన్నికలు దేశానికి స్థిరతను, పరిపాలనలో సమర్ధతను తీసుకురావడంలో కీలకంగా ఉంటాయని అభిప్రాయపడ్డారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో దేశం అభివృద్ధి మార్గంలో ముందుకు సాగుతుందని, రాబోయే ఎన్నికల్లో పార్టీ విజయానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. యువతను రాజకీయాలలో చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు మున్సిపల్ మాజీ కౌన్సిలర్ బిజ్జ శ్రీనివాస్ గౌడ్, తడిసిన సూర్యశేఖర్ రెడ్డి, వల్లాల శ్రీనివాస్, రవీందర్ రెడ్డి, సురేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, వెంకట చారి, వామన్, శ్రీకాంత్ తదితరులు హాజరయ్యారు. బీజేపీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా వేడుకలను జరిపారు.

# మల్లెమోని గూడాలో ఘనంగా శ్రీ రామ నవమి వేడుకలు



పరిగి మేజర్ న్యూస్ (ఏప్రిల్ 06): శ్రీరామనవమి సందర్భంగా పరిగి మున్సిపల్ పరిధిలోని ఒకటో వార్డ్ మల్లెమోని గూడ గ్రామంలో మొదటిసారిగా సీతారాముల కల్యాణోత్సవం బీజేపీ వికారాబాద్ జిల్లా కౌన్సిల్ మెంబర్ న్యాయవాది కుందేళ్ల స్నేహ శ్రీశైలం దంపతుల చేతులమీదుగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పూజారిగా నటరాజ్ పంతులు హాజరై శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు వెంకటయ్య. తుమ్మల నారాయణ. తుమ్మల బందయ్య. అల్లరి బంద్ అయ్యా. కుందేలు నరేందర్. తుమ్మల శ్రీశైలం. తుమ్మల పాండు. ఎనికె పల్లి తిరుమలయ్య లింగం యాదయ్య నందు ఆంజనేయులు మరియు మహిళలు మరియు గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో హాజరై శ్రీ సీతారాముల వారి ఆశీర్వాదం తీసుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.



## శ్రీ రామ నవమి వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే దంపతులు





పరిగి మేజర్ న్యూస్ (ఏప్రిల్ 06): శ్రీ రామ నవమి సందర్భంగా పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి రాంమోహన్ రెడ్డి దంపతులు పరిగి మండల పరిధిలోని మాదారం,రంగాపూర్ సుల్తాన్పూర్, గ్రామాలలో శ్రీరామనవమి సందర్భంగా కళ్యాణ మహోత్సవాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...శ్రీరాముడి ఆశీస్సుల వల్ల పరిగి నియోజక వర్గ ప్రజలు అందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని పరిగి నియోజక వర్గం మరింత అభివృద్ధి చెందాలని తెలిపారు.

# శ్రీ సీతారాముల కళ్యాణ వైభోగం..

-రెండవ భద్రాది జుంటుపల్లిలో ఘనంగా శ్రీరామ నవమి వేడుకలు -ఉత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, ప్రభుత్వ చీఫ్ విప్ మహేందర్ రెడ్డి - సందడి చేసిన మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి







యాలాల మేజర్ న్యూస్: (ఏప్రిల్06) జుంటుపల్లి రామనామ స్మరణలో తరించింది.నియోజకవర్గంతో పాటు తాండూరు నియోజకవర్గంలో జుంటుపల్లి రామమయంగా మారింది. ఆదివారం శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకుని వివిధ దేవాలయాల్లో సీతారాముల కళ్యాణోత్సవాలు వైభోగంగా జరిగాయి. శ్రీసీతారాముల కళ్యాణోత్సవాలను ఉదయం నుంచి శుభలగ్న సుమూహూర్తములో వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య



సాంప్రదాయ బద్దంగా నిర్వహించారు.నీలమేఘశ్యాముడు జనకుని కూతురు సీతమ్మ మెడలో మాంగళ్యధారణ చేస్తుండగా తరలివచ్చిన అశేష భక్తజనవాహిని తన్మమయంతో పులకించి జయ జయ ద్వానాలు చేశారు.పాల్గొన్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, ప్రభుత్వ చీఫ్ వీప్ మహేందర్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి ఆర్బిఓఎల్ సీఈవో శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు,ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ శ్యాంసుందర్ రావు,ఫ్యామిలీ ఫౌండర్ సభ్యులు దేవదాయ శాఖ మేనేజర్ రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వివిధ దేవాలయాల దగ్గర ప్రత్యేక పూజలు చేసిన తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

★ సుడిగాలి పర్యటనలు చేసిన ఎమ్మెల్యే బుయ్యాని
★ పెద్ద సంఖ్యలో తమ అనుచరులతో కలిసి పాల్గొన్న ఎమ్మెల్యే



తాండూరు మేజర్ న్యూస్(ఏప్రిల్ 06):తాండూరు పట్టణం తోపాటు నియోజకవర్గం లోని వివిధ చోట్ల ఆదివారం నాడు జరిగిన శ్రీరామనవమి కల్యాణోత్సవాల్లో తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.కాంగ్రెస్ పార్టీ శ్రేణులు,తదితరులతో కలిసి వేడుకల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.పట్టణంలోని సీసీఐ కాలనీ,పాత తాండూరు,రామ్ మందిర్,స్టేషన్ హనుమాన్,తదితర చోట్ల జరిగిన వేడుకల్లో పాల్గొన్నారు.ఈ సెగ్మెంట్ లోని జుంటిపల్లి తోపాటు వివిధ గ్రామాలలోని పలు చోట్ల ఏర్పాటు చేసిన వేడుకల్లో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమాలల్లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు బుయ్యాని శ్రీనివాస్ రెడ్డి, ధారాసింగ్, మురళీకృష్ణ గౌడ్, రవిగౌడ్, సురేందర్ రెడ్డి, బాల్ రెడ్డి, ప్రభాకర్ గౌడ్,బంటు వేణుగోపాల్, మల్లేశం, అబిబ్ లాలా, సంతోష్, రాము, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సమాజసేవా కార్యక్రమాలలో యువత ముందుండాలి

- ఇర్విన్‌లో యూత్ కాంగ్రెస్ అసెంబ్లి అధ్యక్షులు దళపతిగౌడ్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు
- ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించిన మంత్రి జూపల్లి, ఎమ్మెల్యే కసిరెడ్డి, ఎంపి మల్లురవి, టిపిసిసి అధికార ప్రతినిధి ఠాగూర్ బాలాజీసింగ్‌లు



మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 06):దేశానికి యువత వెన్నెముక లాంటివారని, సమాజ సేవా కార్యక్రమాలలో యువత ముందుండాలని రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి, రాష్ట్ర పొల్యూషన్‌బోర్డు సభ్యులు, టిపిసిసి అధికార ప్రతినిధి ఠాగూర్ బాలాజీసింగ్‌లు కోరారు. సిరుసనగండ్ల జాతర బ్రహ్మోత్సవాలకు తరలివచ్చే భక్తులు, ప్రజల సౌకర్యార్థం ప్రతియేటా ఇర్విన్‌లో సొంత నిధులతో చలివేంద్రం ఏర్పాటుచేస్తున్న యువజన కాంగ్రెస్ కల్వకుర్తి అసెంబ్లి అధ్యక్షులు దళపతిగౌడ్ సేవానిరతి యువతకు ఆదర్శమని వారు పేర్కొన్నారు. చారగొండ మండలం సిరుసగండ్ల వార్షిక బ్రహ్మోత్సవాలకు మాడ్గుల మండలంతో పాటు రంగారెడ్డి జిల్లాలోని వివిధ మండలాల నుండి తరలివెళ్ళే భక్తులు, ప్రయాణికుల సౌకర్యార్థం ఇర్విన్ సమీపంలో చారగొండ రహదారి పక్కన యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు దళపతిగౌడ్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటుచేశారు. వేసవి ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ప్రజా ప్రయోజనార్థం ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ఆదివారం జాతర బ్రహ్మోత్సవాలు,



సీతారాముల కళ్యాణోత్సవానికి వెళ్తున్న రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి, టిపిసిసి అధికార ప్రతినిధి ఠాగూర్ బాలాజీసింగ్‌లు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారిని దళపతిగౌడ్, కాంగ్రెస్ , యువజన కాంగ్రెస్ నాయకులు శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో మంత్రి, ఎంపి, ఎమ్మెల్యే, టిపిసిసి అధికార ప్రతినిధిలు దళపతిగౌడ్ సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు యాచారం వెంకటేశ్వర్లుగౌడ్, ఇర్విన్ మాజీ సర్పంచ్ గాదెమోని యాదయ్యగౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సూధిని శ్రీనివాస్‌రెడ్డి, బొడ్డు యాదయ్య, సంజీవయాదవ్, బొడ్డు శంకర్, ఇర్విన్ కాంగ్రెస్ గ్రామకమిటి అధ్యక్షులు పాలకూర్ల శ్రీనివాస్‌గౌడ్, ఉపాధ్యక్షులు ఎన్నమల్ల గోవర్ధన్, ఆలయకమిటి అధ్యక్షులు పగడాల వెంకటయ్య (ధర్మ), యూత్ కాంగ్రెస్ గ్రామకమిటి అధ్యక్షులు మామిడి శివ, నాయకులు గాదెమోని ఆంజనేయులుగౌడ్, గ్రామస్థులు, వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

# అంగరంగా వైభవంగా శ్రీరామనవమి వేడుకలు

★ మహేశ్వరం, తుక్కుగూడలో భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నరు



మహేశ్వరం,మేజర్‌న్యూస్(ఏప్రిల్6): మహేశ్వరం మండలంలోని అన్ని గ్రామాలతో పాటు తుక్కుగూడ పురపాలక సంఘంలోని అన్ని వార్డులలో శ్రీ సీతరాముల కళ్యాణోత్సవాలు అత్యంత వైభవంగా కన్నుల పండుగా జరిగాయి. ఆదివారం చైత్ర శుద్ధ నవమి సందర్భంగా పార్టీలకు అతీతంగా శ్రీరామ నవమి వేడుకల్లో భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.పురవీధుల్లో శ్రీరాములని శోభయాత్ర ఉత్సవ విగ్రహాలు ఊరేగింపులు చేశారు.నిర్వాహ కులు కమిటీ సభ్యులు చలువ పందిళ్ళు టెంట్లు వేసి మంచి నీరు పులిహొర, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.మహేశ్వరం అక్కన్న మాదన్న గడికోటలో



తుమ్మలూర్, నాగారం, అమీర్‌పేట్, మాన్సాన్ పల్లి,గట్టుపల్లి, కల్వకోల్, పెండ్యాల,కేసి తండా, రావిరాల, సర్ధార్‌నగర్, తుక్కుగూడ ,రావిరాల, సర్దార్‌నగర్, మంఖాల్ రాంకీ తదితర గ్రామాల్లో సీతరాములు కళ్యాణోత్సవాలు వైభవంగా జరిగాయి.ఈ కార్యక్రమంలో కర్రోళ్ల చంద్రయ్య ముదిరాజ్, పోతర్ల అంబయ్య యాదవ్,కూన యాదయ్య, మునగాపాటి నవీన్, పోతర్ల సుదర్శన్ యాదవ్, కర్నాటి మనోహర్, తిరుపతయ్య యాదవ్, అల్లే కుమార్, కాకీఈశ్వర్, కుమార్, దోమ శ్రీనివాస్‌రెడ్డి, ఆనందం, బాలయ్య, ప్రభాకర్, మైసయ్య ,మాజీ ఎంపీపీ సునితాఆంధ్యానాయక్, మోతీలాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 06): భారతీయ జనతా పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి తీసుకువచ్చేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బీజేపీ రాష్ట్ర నాయకులు టి.అంజన్‌కుమార్ అన్నారు. ఆదివారం బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని పలు ప్రాంతాల్లో బీజేపీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అంజన్ కుమార్ మాట్లాడుతూ.. బీజేపీ బలోపేతమే ప్రధాన ఎజెండాగా పెట్టుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నార్సింగి మున్సిపాలిటీ అధ్యక్షులు మెండే నాగేష్, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు లక్ష్మీనారాయణ, మాజీ అధ్యక్షులు భిక్షపతి, మాజీ కౌన్సిలర్ ఆదిత్యరెడ్డి, ఎస్సీ మోర్చ అధ్యక్షులు అనిల్, బుచ్చిరెడ్డి, జైపాల్ రెడ్డి, శేఖర్, గణేష్, సాయికిరణ్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కుమ్మెరలో రాముని విగ్రహాల ఊరేగింపు

-స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించిన శంకరయ్య



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 6)ః చేవెళ్ల మండలంలో కుమ్మెర, పల్గుట్ట, ముడిమ్యాల గ్రామాల్లో శ్రీరామనవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కుమ్మెర గ్రామంలో కునుగుర్తి శంకరయ్య కుటుంబ సభ్యులు స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించారు. పల్గుట్ట గ్రామంలో జరిగిన సీతారాముల కళ్యాణంలో మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో బీజేపీ యువనాయకులు వైభవ్‌రెడ్డి, గ్రామస్తులు జనార్ధన్‌రెడ్డి, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా శ్రీరామ నవమి వేడుకలు...



మణికొండ మేజర్ న్యూస్ (ఏప్రిల్ 6)ః శ్రీ రామ నవ మి పర్వదినం సంద ర్భంగా మణికొండ మున్సిపల్‌లోని నవజ్యోతి యువజన సంఘం హనుమాన్ టెంపుల్ నుండి పార్వతి రామలింగేశ్వరస్వామి ఆలయంలో మణికొండ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కె.నరేందర్‌రెడ్డి ఆద్వర్యంలో సీతారాముల కళ్యాణం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అశేశమైన భక్తులు పాల్గొని కళ్యాణంలో పాల్గొని రాముల వారి కృపకు పాత్రులైనారు. అనంతరం అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నవజ్యోతి యువసన సంఘం సభ్యులు, మున్సిపల్ పెద్దలు, స్ధానికులు పాల్గొన్నారు.

## మామిడిపల్లి బాలాజీ ఆలయంలో ఘనంగా శ్రీ సీతారాముల కళ్యాణం



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 06):అతి ప్రాచీనమైన మామిడిపల్లి శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్వామి వారి కళ్యాణం తిలకించేందుకు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని, స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సీతారాముల కళ్యాణ మహోత్సవంలో ఈవో మురళీకృష్ణ, ఎడ్ల వాసుదేవారెడ్డి, విశ్వనాథ్ గౌడ్, పంతులు సుధీర్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం



కందుకూరు, మేజర్‌న్యూస్ ( ఏప్రిల్ 06): భారతీయ జనతాపార్టీ 46 వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆదివారం కందుకూరు మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షులు నిమ్మ అంజిరెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర నాయకులు బొక్క మాధవరెడ్డి, జిల్లా జిట్టె రాజేందర్‌రెడ్డి, నాయకులతో కలిసి బీజేపీ పార్టీ జెండా ఆవిష్కరణ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ...గ్రామాలలో బీజేపీని పటిష్టపరిచి, వచ్చే స్థానిక సంస్థ ఎన్నికల్లో సత్తా చాటాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలనన్నారు. జన సంఘ్ నుంచి 1980, ఎప్రిల్ 6న శ్యాంప్రసాద్ ముఖర్జీ దీన్‌దయాల్ ఉపాధ్యాయ వాజేపాయ్, అద్వానీల ఆధ్వర్యంలో పార్టీ అవతిరించిదని, నాడు ఇద్దరు ఎంపీలతో ప్రారంభమై మూడవ సారి అధికారంలోకి వ చ్చిందని, ప్రపంచంలోనేఅతిపెద్ద రాజరీయ పార్టీగా అవ తరించిదన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు నల్లబోలు నర్సింహరెడ్డి,ఓబీసీ మోర్చా జిల్లా నాయకులు ఎగ్గడి సత్తయ్య, మండల ఉపాధ్యక్షుడు సురసాని భూమిరెడ్డి, యువమోర్చ నాయకులు కళ్ళెం సుధాకర్‌రెడ్డి, సామల దయాకర్‌రెడ్డి, నాయకులు నర్సింహ,నవీన్,పాండు, ప్రవీణ్, రేవంత్, తాళ్ల నరేందర్, డిల్లి అనిల్, రామకృష్ణ, లభిలాష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 06) బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, మామిడిపల్లి గ్రామంలో శ్రీ దాసాంజనేయ స్వామి ఆలయంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. కళ్యాణ మహోత్సవం తిలకించడానికి గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మద్ది జగదీశ్వర్ రెడ్డి, ఎడ్ల కృష్ణారెడ్డి,ఎడ్ల వాసుదేవరెడ్డి, నిమ్మల నరేందర్ గౌడ్, మాజీ కార్పొరేటర్లు సుక్క శివకుమార్, యాతం పవన్ కుమార్ యాదవ్, విశ్వనాథ్ గౌడ్, గణేష్ గౌడ్, నందీశ్వర్, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# హరితానికి నిప్పు ... ఏది కనువిప్పు?

▶▶ ఇందూరు గేటు నుండి గోట్లపల్లి మోడల్ సూల్ వరకు ▶▶ ప్రధాన రహదారికి ఇరు వైపులు అంటుకున్న చెట్లు

▶▶ తెలసిన పట్టించుకోని సంబందిత అధికారులు ▶▶ రూ.లక్షల వ్యయం వృధా


పెద్దేముల్ మండల హన్మాపూర్ గేటు వద్ద కాలిన చెట్లు


ఏపుగ పెరిగిన చెట్లకు నిప్పటించడంతో కాలిన చెట్లు


నిప్పటించడంతో కింది వరకు కాలిన చెట్టు

పెద్దేముల్ , మేజర్‌న్యూస్(ఎప్రిల్ 06 ): రాష్ట్ర ప్రభుత్వం హరిత హరంలో భాగంగా రహదారుల పక్కన మొక్కలు నాటేందుకు లక్షల రుపాయలు ఖర్చు పెడుతుంది. వాటి రక్షనకు చర్యలు చేపట్టవలసిన అధికారులు ఈ విషయాన్ని పూర్తిగ విస్మరిస్తున్నారు. ఎండల తీవ్రతకు కొన్ని ఎండిపోతుంటే , మరి కొన్ని గుర్తు తెలియని వ్యక్తులు రహదారుల పక్కన ఉన్న పోలాల రైతులు, ఇతర రైతులు పెట్టె నిప్పుతో మరి కొన్ని కాలిపోతున్నాయి. ఫలితంగా మొక్కల కోసం చేసిన రూ. లక్షల వ్యయం వృధాగా మారుతుంది. పెద్దేముల్ మండలంలోనే కాకుండా జిల్లా వ్యాప్తంగా ఈ సమస్యలు ఉన్నా ఉన్నతాధికారులు దృష్టి సారించి కఠిన చర్యలు తీసుకోవడం లేదు. పెద్దేముల్ మండలంలో తాండూరు- జహిరాబాద్, తాండూరు-సంగారెడ్డి , తాండూరు-హైద్రాబాద్ ప్రధాన రహదారుల పక్కల లక్షల రుపాయలు ఖర్చు పెట్టి ప్రతి ఏటా మహత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హమి పథకం ద్వార మొక్కలు నాటుతున్నారు. కాని వాటి సంరక్షన సక్రమంగా లేక , సంబందిత ఉన్నత అధికారులు పట్టించుకోక , సామాజిక తనికీల సమయంలో నామ మాత్రంగా తనికీలు చేయడంతో కనీసం 50 శాతం మొక్కలు బతుకడం లేదని పలు గ్రామాల ప్రజలు అంటున్నారు. పెద్దేముల్ మండల ఇందూరు గేటు నుండి గోట్లపల్లి మోడల్ స్కూల్ వరకు సుమారు వందల చెట్లు కాలిపోయిన ఇంత వరకు ఏ అధికారి వాటిన పట్టించుకున్న పాపాన పోలేదు. ఇంతకు మండలంలో అధికారులు ఉన్నారా? లేదా అన్న విషయం కూడ తెలియడం లేదని పలు గ్రామాల ప్రజలు అంటున్నారు. హరిత హరం చెట్లు నిప్పుకు కాలి పోయిన కనీసం వాటిని చుసే వారు లేరని ప్రజలు మండి పడుతున్నారు. గత ప్రభుత్వంలో హరిత హరం పథకం ద్వార చెట్లు, మొక్కలు పాడైన వెంటనే సంబందిత ఉన్నతాధికారులు విచారణ చేపట్టి చర్యలు తీసుకునేదని, ఈ ప్రభుత్వం కనీసం చెట్లు కలి పోయిన , మొక్కలు పాడైన, హరిత హరంలో చెట్లకు నీరు లేక ఎండిపోతున్నా పట్టించుకునే నాథుడు లేరని ఇందూరు, తట్టెపల్లి, గోట్లపల్లి, కందనెల్లి, మంబాపూర్, మన్‌సాన్‌పల్లి, గాజీపూర్, నాగులపల్లితో పాటు పలు గ్రామాల ప్రజలు అంటున్నారు.ప్రతి ఏటా గ్రామీణ ఉపాధి హమి సామాజిక తనికిలో లక్షల రుపాయల నిధులు పక్కదారి పడుతున్నాయని సంబందిత అధికారులు చెప్పడమే తప్ప మళ్లీ ఆలాంటి సంఘటనలు జరుగకుండా, వారిపై చర్యలు చేపట్టకుండా వదిలేయడంతో పథకాలు ఆలాగే మారుతున్నాయని రైతులు, ప్రజలు అంటున్నారు.రోడ్ల పక్కన నాటిన మొక్కలకు కనీసం నీరు పోసే వారు కూడ కరువయ్యారని పలు గ్రామాల ప్రజలు అంటున్నారు.ప్రతి ఏటా మొక్కలు నాటామని లెక్కలకే తప్ప వాటి సంరక్షణలో పూర్తిగ విఫల మయ్యారన్న ఆరోపనలు వస్తున్నాయి. ఇప్పటికైన ఉన్నతాధికారులు స్పందించి మండలంలో ప్రధాన రహదారుల పక్కన ఎన్ని మొక్కలు నాటారు... ఎన్ని మొక్కలు ఉన్నాయి... ఎందుకు పాడయ్యాని, ఎవరు నిర్లక్ష్యం వల్ల జరిగాయన్న విషయమై పూర్తి విచారణ చేపట్టాలని పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.కనీసం అడిగే వారు లేక పోవడంతో ప్రతి ఏటా మొక్కలు పెట్టిన ఏమి లాభం అని పలువురు ప్రశ్నిస్తున్నారు


నిలువుగా ఎండిన చెట్లు

## ప్రతి మొక్క బతికేల చుడాలి ...


నల్ల వెంకటరెడ్డి రైతు పెద్దేముల్

ప్రధార రహదారుల పక్కన నాటుతున్న మొక్కలు బతికేల చుడాలి. ఇందుకు సంబందిత అధికారులు కూడ పర్యవేక్షణ చేయాలి. అప్పుడే నాటిన మొక్కలకు న్యాయం జరుగుతుంది. వర్షాలు కురిసిన వెంటనే మొక్కలు నాటడం తప్ప వాటికి కంపకూడ వేసే వారు లేక వాటిని పశువులు, మేకలు తిని వేస్తున్నాయి.దీంతో ప్రభుత్వ పథకం నీరు గారిపోతుంది. ఇప్పటికైన సంబందిత అధికారులు రోడ్ల పక్కన నీటే మొక్కలకు అన్ని ఏర్పాట్లు చేయాలి. నల్ల వెంకటరెడ్డి రైతు పెద్దేముల్

## కాలిన మొక్కలపై విచారణ చేయాలి ...

రోడ్ల పక్కన నాటిన మొక్కలు ఏలా కాలి పోయాయి. ఎవరైన కావాలని కాల్చివేశార? లేక రోడ్ల పక్కన ఉన్న కంప చెట్లకు నిప్పటిచడం వల్ల కాలిపోయాయ అన్న దానిపై సంబందిత ఉన్నతాధికారులు పూర్తి విచారణ చేయాలి.నాటిన ప్రతి మొక్క బతికేల అధికారులు చర్యలు తీసుకోవాలి. నిర్లక్ష్యం చేసే అధికారులపై చర్యలు తీసుకోవాలి. అప్పుడే నాటిన మొక్కకు న్యాయం జరుగుతుంది. రైతులు కూడ సహకరించాలి. శ్రీనివాస్ రైతు దుగ్గాపూర్


శ్రీనివాస్ రైతు దుగ్గాపూర్

## హరిత హరం పై ప్రత్యేక దృష్టి పెట్టాలి...


లాలప్ప రైతు బుద్దారం

ఏటా హరిత హరం ద్వార మొక్కలు పెంచడం, నాటడం కాకుండా , పెంచిన మొక్కలు ఎక్కడ పెట్టుతున్నారు. ఎన్ని మొక్కలు బతికాయి, ఎన్ని పాడయ్యాయి అనే దానిపై కూడ సంబందిత అధికారులు దృష్టి పెట్టాలి. మొక్కలు పాడైతే ఎందుకు పాడయ్యాయి. ఎవరి నిర్లక్ష్యం వల్ల పాడయ్యాయి విచారణ చేసి సంబందిత వారిపై చర్యలు తీసుకోవాలి.ప్రభుత్వం రోడ్ల పక్కన నాటుతున్న మొక్కల సంరక్షనకు అందచేస్తున్న నిధులు కూలీలకు అందుతున్నాయా? లేక మధ్య వర్థులు నోక్కెస్తున్నరా దానిపై కూడ విచారణ చేయాలి. లాలప్ప రైతు బుద్దారం

# ఊరు, వాడ రాములోరి కల్యాణ వైభోగం

★ కల్యాణోత్సవాలు.. రామ నామ స్తోత్రాలతో నిండిన మేడ్చల్ నియోజకవర్గం ★ పాల్గొన్న తోటకూర వజ్రేష్ యాదవ్







మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ ( ఏప్రిల్ 06): శ్రీరామనవమిని పురస్కరించుకొని ఆదివారం మేడ్చల్ నియోజకవర్గం అంతటా భక్తి పారవశ్యంలో కళ్యాణోత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఆలయాలు రంగురంగుల అల్లికలతో, వాయిద్యాల మధుర నాదంతో, మంత్రోచ్చారణలతో మార్మోగాయి. స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు భక్తులు భారీగా సందర్భంగా టీపీసీసీ ఉపాధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ పలు ఆలయాలను సందర్శించారు. తూముకుంట మున్సిపాలిటీ దేవరయాంజల్ శ్రీ హనుమాన్ దేవాలయం, ఘట్కేసర్ మున్సిపాలిటీ శివరెడ్డి గూడెం శ్రీ ఆంజనేయ మల్లికార్జున స్వామి ఆలయం, పోచారం మున్సిపాలిటీ ఆకృతి టౌన్‌షిప్, మూడు చింతలపల్లి మండలంలోని శివాజీ హరహర దేవాలయం, లక్ష్మాపూర్ రాములుగుట్ట ఆలయం, గుండ్ల పోచంపల్లి లక్ష్మీనారాయణ స్వామి దేవాలయం, కేశవరం గ్రామ దేవాలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు.వజ్రేష్ యాదవ్ భక్తులతో కలిసి స్వామివారి కళ్యాణాన్ని తిలకించి, తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆయన మాట్లాడుతూ, "రామ అనే రెండు అక్షరాలు మనోహరం, మధురమైనవి. శ్రీరాముని ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు, సుఖసంతోషాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుతున్నా," అని పేర్కొన్నారు. కార్యక్రమాల్లో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు.మేడ్చల్ నియోజకవర్గవ్యాప్తంగా ఆలయాలన్నీ భక్తుల రాకతో కిక్కిరిసి, ఆధ్యాత్మికతతో నిండిపోయాయి.

## శ్రీ రాముని కల్యాణ వేడుకల్లో పాల్గొన్న బుయ్యాని బ్రదర్స్

### పార్టీ నేతలతో కలిసి పాల్గొన్న సోదరులు



తాండూరు మేజర్ న్యూస్ (ఏప్రిల్ 06): తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి తో పాటు ఆయన సోదరుడై న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, ఆర్ బిఓఎల్ ప్యాక్టరీ అధినేత ఐన బుయ్యాని శ్రీనివాస్ రెడ్డి లు ఆదివారం నాడు జరిగిన శ్రీ రాముని కల్యాణ వేడుకల్లో పాల్గొన్నారు తాండూరు టౌన్ తో పాటు జూంటి పల్లీ లో జరిగిన వేడుకల్లో బుయ్యాని బ్రదర్స్ పాల్గొన్నారు కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి వారు వివిధ కార్యక్రమాలల్లో పాల్గొన్నారు బుయ్యాని బ్రదర్స్ ను వివిధ దేవాలయాల దగ్గర ఘనంగా సన్మానం చేశారు ఈ కార్యక్రమలల్లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు ధార సింగ్, మురళీ కృష్ణ గౌడ్, ప్రభాకర్ గౌడ్, వికాస్, రాము, ఉదయ్ భాస్కర్ రెడ్డి, నాగు, తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా సీతారాముల కల్యాణం

▶▶ భక్తులతో సందడిగా సీతారాముల కల్యాణ మహోత్సవాలు

▶▶ కల్యాణం కనులారా వీక్షించి తరించిన జనం









కందుకూరు,మేజర్‌న్యూస్( ఏప్రిల్ 06): జగదభిరాముడు, జగదానంద కారకుడైనా శ్రీరాముని లోక కళ్యాణం ఆదివారం మండల వ్యాప్తంగా కన్నుల పండుగగా నిర్వహించారు. శ్రీరామ నవమి పురస్కరించుకుని మండంలోని పలు గ్రామాలలోని దేవాలయాలలో చలువ పందిళ్ళు, ముత్యాల తలంబ్రాలు, రఘురాముని కీర్తనలతో భక్తులు భక్తి పారవంశ్యంలో మునిగితేలారు.

★కేంద్ర మంత్రి, రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు గంగాపురం కిషన్‌రెడ్డి దంపతులు తన స్వ గ్రామం తిమ్మాపూర్‌లో దేవునికి పట్టు వస్త్రాలు సమర్పించారు.కళ్యాణంలో నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

★మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి మండలంలోని కందుకూరు, జైత్వారం గ్రామాలలో సీతారామ కళ్యాణంలో పాల్గొన్నారు. ముచ్చర్ల గ్రామ పంచాయతీ ఉట్టపల్లిలో సీతారామలక్ష్మణ అంజనేయ,శివపార్వతి నంది గణపతి, సుబ్రహ్మణ్య, నాగ నవగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొన్నారు. ఈసందర్భంగా సబితారెడ్డి మాట్లాడుతూ...ప్రతి ఒక్కరి దైవ చింతన కలిగి ఉండాలని, భగవంతుని ఆశీస్సులు, కరుణా కటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

★★మీర్‌ఖాన్‌పేట్‌లో శ్రీరామలింగేశ్వర స్వామి దేవాలయంలో సీతారాములు కల్యాణం అంగరంగవైభంగా నిర్వహించారు. బ్రహ్మోత్సవాలు భాగంగా కల్యాణం తిలకించడానికి భక్తులు భారీగా తరలివచ్చారు. కార్యక్రమంలో వేదపండితులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

★కందుకూరులో గ్రామంలో చెన్నకేశ్వర స్వామి ఆలయంలో సీతారాముల కల్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. గ్రామంలోని ఆబాలగోపాలం పాల్గొని కళ్యాణం తిలకించారు.

★దెబ్బడగూడలో శివరామంజనేయ స్వామి దేవాలయంలో గ్రామ పెద్దలు ప్రజలు కలిసి సీతా రాముల వారి కళ్యాణం వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

★కొత్తూర్‌లో సీతమ్మరామయ్య కళ్యాణం ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో పల్లె కృష్ణ గౌడ్, తోకల దశరథ గౌడ్, పొట్టి ఆనంద్, అండెకార్ కుమార్, కర్నాటి బాబు గౌడ్, ఆనేగౌని యాదగిరి గౌడ్, ఏముల కృష్ణ, మండల కృష్ణ, బొక్క బుచ్చిరెడ్డి, కమ్మరి పెంటయ్య, పెరుమల్ల శేఖర్, పగడిపాల వెంకటేష్,యాదయ్య, పాశం శ్రీనివాస్, సాతూరి అశోక్, అంబటి దేవేందర్, చెన్న కేశ్వర్ ముదిరాజ్, కర్నాటి నర్సింహ, బుషపోగు నవీన్, అక్కెనపల్లి శ్రీనివాస్, దయ్యాల శ్రీకాంత్,మేళ్ల దశరథ,దయ్యాల రమేష్, యాదగరి, అక్కెనపల్లి శ్రీనివాస్,మండల కుమార్, శ్రీనివాస్, శేఖర్, జంగారెడ్డి, భక్తులు పాల్గొన్నారు. ఆర్‌ఆర్ ఫౌల్ట్రి యజమాని సురసాని రవీందర్‌రెడ్డి అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ★ కొత్తగూడలో సీతారాముల కల్యాణం ఘనంగా నిర్వహించారు. కళ్యాణ మహోత్సవం గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొని కల్యాణం తిలకించని అన్న ప్రసాద కార్యక్రమంలో పాల్గొన్నారు.





## గట్టిప్పలపల్లిలో సీతారాముల కళ్యాణమహోత్సవము

హాజరైన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ టాస్క్ సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 06) : మండల పరిదిలోని గట్టిప్పలపల్లి గ్రామంలో సీతారాముల కళ్యాణ మహోత్సవము ఘనంగా నిర్వహించారు. స్వామివారి కళ్యాణ మహోత్సవానికి ఐక్యత పౌండేషన్ చైర్మెన్, టాస్క్ సీఓఓ సుంకిరెడ్డి రాఘువేందర్‌రెడ్డి ముఖ్య అథితులుగా హాజరై స్వామి వారి కళ్యాణంలో పాల్గోన్నారు. కళ్యాణానికి విచ్చేసిన భక్తులకు ఐక్యత పౌండేషన్ ఆద్వర్యంలో అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు సుంకిరెడ్డి రాఘువేందర్ రెడ్డిని సన్మానించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా జంగారెడ్డిపల్లి గ్రామంలో హనుమాన్ దేవాలయానికి 40వల రూపాయలతో పెయింటింగ్ పనులు పూర్తి చేసిన సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులతోపాటు గ్రామస్తులు సుంకిరెడ్డి రాఘువేందర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ఐక్యత చైర్మెన్ టాస్క సీఓఓ సుంకిరెడ్డి రాఘువేందర్‌రెడ్డి మాట్లాడుతూ ఆలయాల అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడు ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో గట్టిప్పల పల్లి మాజీ సర్పంచ్ జయమ్మ వెంకటయ్య, చంద్రశేఖర్‌రెడ్డి, శరత్ చంద్ర శర్మ, జంగారెడ్డిపల్లి మాజీ సర్పంచ్ వరలక్మి రాజేందర్‌రెడ్డి, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఆశ్రీరాముని జీవితం తరతరాలకు ఆదర్శం

★మాజీ మేయర్ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చిగురింత పారిజాత రెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్( ఏప్రిల్ 06): శ్రీరాముడు సత్య స్వరూపుడు ధర్మమూర్తి అయినందుకు యావత్ భారత దేశ ప్రజలకు ఆ శ్రీరాముని జీవితం తరతరాలకు ఆదర్శమని మాజీ మేయర్ పారిజాతా రెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పలు కాలనీలలో జరిగిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మాజీ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మేయర్ మాట్లాడుతూ... ఆ శ్రీరాముని జీవితం తరతరాలకు ఆదర్శమని, ఎన్ని కష్టాలు ఎదురైనా తన ధర్మాన్ని వీడకుండా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్ రెడ్డి, పెద్దబావి సుదర్శన్ రెడ్డి, ఎర్ర జైహింద్ యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు చిగిరింత దయాసాగర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సాయి, ఆలయ కమిటీ సభ్యులు, కాలనీవాసులు అధిక సంఖ్యలో భక్తులు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దేశంలో తిరుగులేని శక్తిగా బీజేపీ

-మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 6)ః భారతదేశంలో భారతీయ జనతా పార్టీ తిరుగులేని శక్తిగా ఎదుగుతుందని చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం అన్నారు. భారతీయ జనతా పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆదివారం చేవెళ్ల మున్సిపాలిటీ కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షులు అత్తెల్లి అనంత్‌రెడ్డి అధ్యక్షతన జెండా కార్యక్రమం నిర్వహించారు. పార్టీ కార్యకర్తలతో కలిసి మాజీ ఎమ్మెల్యే జెండా ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ..... భారతీయ జనతా పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తలకు పార్టీ అండదండగా ఉంటుందన్నారు. నరేంద్రమోడీ నాయకత్వంలో దేశం అభివృద్ధి పథంలో నడుస్తుందన్నారు. ప్రపంచ దేశాలు భారతదేశం వైపు చూస్తున్నాయంటే నరేంద్రమోడీ ఘనతే అని కొనియాడారు.శ్యాంప్రసాద్ ముఖర్జీ వేసిన పునాదులపై నిర్మితమై దీన్‌దయాల్ ఉపాధ్యాయ ప్రవచించిన ఏకాత్మ మానవతావాదానికి కట్టుబడి ఉందని, అటల్ బిహారీ వాజ్‌పేయి, అద్వానీ మార్గదర్శనంలో ప్రధానమంత్రి నరేంద్రమోడీ, హోంశాఖ మంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా, ఇతర పార్టీ ప్రముఖులు పార్టీ బలోపేతం చేసేందుకు ప్రతిక్షణం విశేషంగా కృషి చేస్తున్నారన్నారు. ఈకార్యక్రమంలో యువనాయకులు వైభవ్‌రెడ్డి, సీనియర్ నాయకులు కుంచం శ్రీనివాస్, శర్వలింగం, ఏ.శ్రీనివాస్, వెంకట్‌రెడ్డి, అల్లాడ శ్రీనివాస్‌రెడ్డి, జైశంకర్, కిచ్చన్నగారి వెంకట్‌రెడ్డి, సామ మాణిక్యరెడ్డి, బురాన్ విఠలయ్య, ప్రవీణ్, కృష్ణ, ఎర్కల యాదయ్య, మహేందర్, దామోదర్, రాజు, మధుకర్, వెంకటేష్, శ్రీకాంత్‌రెడ్డి, చాకలి శ్రీనివాస్, భార్గవ్‌రెడ్డి, బీరప్ప, ధనూష్‌రెడ్డి, సందీప్, గుడుపల్లి వంశీ తదితరులు ఉన్నారు.

## శంకర్పల్లిలో ఘనంగా సీతారాముల కళ్యాణ వేడుకలు





శంకర్పల్లి మేజర్ న్యూస్ (ఏప్రిల్ 6) శంకర్పల్లి మున్సిపల్ మరియు మండలంలోని పలు గ్రామాలలో శ్రీరామ నవమి సందర్భంగా సీతారాముల కళ్యాణ వేడుకలు ఘనంగా జరిగాయి. శంకర్పల్లి మున్సిపల్ పరిధిలో రైల్వే స్టేషన్ సమీపంలో గల శ్రీరామ మందిరంలో మాణిక్ రెడ్డి దంపతులు మరియు నరోత్తం రెడ్డి దంపతులచే సీతారామ కళ్యాణ వేడుకలను ఘనంగా నిర్వహించారు. బుల్కాపూర్ లోని ఆంజనేయ స్వామి దేవాలయంలో మాజీ కౌన్సిలర్ లక్ష్మమ్మ రాంరెడ్డి దంపతుల కుమారుడు వేణుగోపాల్ రెడ్డి, నందితల చేత సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. సింగపూర్ టవర్ లోని శ్రీరాముని దేవాలయంలో మరియు మండలంలోని అంతప్ప గూడ, కొండాకల్, లక్ష్మారెడ్డి కూడా పలు గ్రామాలలోని రామాలయాలలో సీతారాముల కల్యాణ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అన్ని రామాలయాల వద్ద అన్నదాన కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహించారు. శంకర్పల్లి రైల్వే స్టేషన్ సమీపంలో గల రామాలయంలో శ్రీరామసేన మరియు జై భవాని యూత్ వారి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పోలీసులు పెద్ద ఎత్తున భారీ బందోబస్తు నిర్వహించారు. రామాలయాలలో ఉదయం నుండే భక్తులచే కిటకిటలాడాయి.

## కమనీయం శ్రీ సీతారాముల కళ్యాణం



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 06):జల్ పల్లి మున్సిపాలిటీ, 20వ వార్డు శ్రీరామ కాలనీ శ్రీ సీతారామాలయంలో ఆదివారం శ్రీ సీతారాముల కళ్యాణం కమనీయంగా జరిగింది. శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం శ్రీ సీతారామాలయా చైర్మన్, మాజీ కౌన్సిలర్ పల్లపు శంకర్, నాగభూషణం, దూడల సుధాకర్ గౌడ్ ఆధ్వర్యంలో వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య ఎంతో వైభవంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ మాట్లాడుతూ. శ్రీరామ కాలనీ శ్రీ సీతారామాలయ దేవాలయమును పునర్నిర్మాణం చేపడుతున్నామని, అందుకు దాతలు సహకరించాలని ఆయన కోరారు. ఆలయ నిర్మాణం చేపడితే దైవానుగ్రహం పొంది, శ్రీరామ కాలనీ ఎంతో అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కట్టెల రాములు, పల్లపు భీమయ్య, రాజ్ కుమార్, డి శ్రీరాములు, ఎస్ భారతయ్య, నరసింహ, కే శంకర్, పి రంగయ్య, అనిల్, శ్రీకాంత్, కుమార్, శ్రీరామ కాలనీ, ప్రజలు భక్తులు పాల్గొన్నారు.

# పోచారం మున్సిపాలిటీలో వైభవంగా సీతారాముల కళ్యాణ మహోత్సవం



ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(ఏప్రిల్ 06) : పోచారం మున్సిపాలిటీ పరిధి అన్నోజిగూడ రాజీవ్ గృహకల్ప కాలనీ, యంనంపేట్, పోచారం అన్ననగర్, నారపల్లిలో ఆదివారం శ్రీ రామ నవమి సందర్భంగా సీతారాముల కళ్యాణ మహోత్సవం పచ్చటి పందిరిలో వేదపండితుల మంత్రోచ్చరణ మధ్య వైభవంగా జరిగింది. ఈ మేరకు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, సీఎంఆర్ హెల్త్ సీటీ చైర్మన్ చామకూర భద్రరెడ్డి, పోచారం మున్సిపల్ మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి, మున్సిపల్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మందడి సురేందర్ రెడ్డిలు కళ్యాణ మహోత్సవం ప్రత్యేక పూజలలో పాల్గొన్ని స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ రాములవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని మనస్పూర్తిగా కోరుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోచారం మున్సిపల్ బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శేఖర్ ముదిరాజ్, మాజీ వైస్ చైర్మన్ నానావత్ రెడ్యా నాయక్, నాయకులు సామల బుచ్చిరెడ్డి, మెట్టు బాల్‌రెడ్డి, బద్దం జగన్ మెహన్ రెడ్డి, కొంతం అంజిరెడ్డి, ఆకిటి బాల్‌రెడ్డి, అబ్బవతి నర్సింహా, నర్రి కాశయ్య కురుమ, నర్రి శ్రీశైలం కురుమ, బోయపల్లి రాజేశ్వర్ రెడ్డి, పొలగోని రాజేశ్ గౌడ్, భైర ఐలయ్య, కె.ఎం.రెడ్డి, జితందర్ నాయక్, అక్రమ్ అలీ, సుర్వి శ్రీనివాస్ గౌడ్, సుర్వి రవీందర్ గౌడ్, చక్రపాణి, నల్లవెల్లి మురళి ముదిరాజ్, పాషం లక్ష్మణ్ యాదవ్, బాలగోని శ్రీధర్ గౌడ్, తిలక్ నాయక్, సంతోష్ నాయక్, ప్రణత్, కొమ్ముల ప్రశాంత్, తదితర నాయకులు, భక్తులు పెంద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



పరిగి మేజర్ న్యూస్ (ఏప్రిల్ 06)ః పరిగి పట్టణ కేంద్రంలో ని పరిగి అసెంబ్లీ ఇంచార్జ్ మారుతీ కిరణ్ బూనేటి నివాసంలో భారతీయ జనతా పార్టీ 46వ ఆవిర్భవ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి జెండాను ఎగరవేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ....చిట్టచివరి పేదల సంక్షేమమే లక్ష్యంగా అంత్యోదయ విధానంతో ఏకాత్మక మానవతావాదం ఆచరణగా ఆర్థిక, సాంస్కృతిక జాతీయవాదమే సిద్ధాంతంగా సర్వస్పర్శి – సర్వవ్యాపిగా దేశవ్యాప్తంగా నలుమూలల విస్తరించి వికసిత్ భారత్ నిర్మాణమే లక్ష్యంగా, దేశహితం కోసం పనిచేస్తున్న ప్రతియొక్క కార్యకర్తకి, నాయకులకు మరియు మద్దతుదారులకు భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పరిగి మండల అధ్యక్షులు డి ఆంజనేయులు , జిల్లా కార్యవర్గ సభ్యులు జాజుల అనిల్ , జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు వెంకటయ్య , బిజెపి సీనియర్ నాయకులు వార్ల ఆంజనేయులు , మంచనపల్లి నరసింహులు , బిజెపి యువ నాయకులు జైశ్రీరామ్ , అజయ్ గుప్తా , కేశవులు , శివ కుమార్ , సుదర్శన్ , తదితరులు పాల్గొన్నారు.

# ఇప్పాయిపల్లిలో చైన్ స్నాచర్ హాల్ చల్

★ పుస్తెల తాడు లాక్కెళ్లిన దొంగలు




కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (ఏప్రిల్ 06)చైన్ స్నాచ ర్లు రెచ్చి పోతున్నారు. మహిళల మెడల్లో నుంచి బంగారు గొలుసులను లాక్కెళ్లి.. భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. ఆదివారం కుల్కచర్ల మండల పరిధిలోని ఇప్పాయిపల్లి గ్రామంలో ఉదయం చైన్ స్నాచింగ్ ఘటన చోటు చేసుకుంది. ఇప్పాయిపల్లి గ్రామానికి చెందిన ఎముకంటి నర్సమ్మ తన ఇంట్లో ఉండగా.. గుర్తు తెలియని వ్యక్తులు చొరబడ్డారు. ఆమెను బెదిరించి.. మెడలో ఉన్న బంగారం పుస్తెలతాడును లాక్కెళ్లారు. వారిని ఎదుర్కొనే క్రమంలో బాధిత మహిళకు తీవ్ర గాయాలయ్యాయి. అప్రమత్తమైన కుటుంబ సభ్యులు ఆమెను 108 అంబులెన్స్‌లో పరిగి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. రెండున్నర తులాల బంగారం గొలుసును లాక్కెళ్లినట్లు బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# సీపీఐ నియోజకవర్గ స్థాయి సమావేశం



కొడంగల్, ఏప్రిల్ 6 (మేజర్ న్యూస్): కొడంగల్ పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో పార్టీ నియోజకవర్గ కార్యదర్శి ఎండీ.మహిమూద్ ఆధ్వర్యంలో ఆదివారం నియోజకవర్గ స్థాయి సమావేశం నిర్వహించారు. పార్టీ భవిష్యత్ కార్యక్రమాలపై పార్టీ నాయకులతో చర్చించారు. ఈ సందర్భంగా ఎండీ.మహిమూద్ ఎజెండా ప్రవేశపెట్టగా సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. సమావేశంలో సీపీఐ నాయకులు ఇందనూర్ బషీర్, కొడంగల్, దౌల్తాబాద్, బొంరాస్‌పేట్, కోస్గి, గుండుమాల్ మండలాల కార్యదర్శులు శ్యామ్‌సుందర్, మూతుల రాజు, ఎండీ.ముస్తఫా, గౌరారం లక్ష్మణ్, శ్రీనివాస్, మహబూబ్‌ఖాన్, మోహన్‌సింగ్, జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం ఉపాధ్యక్షుడు ఎండీ.రహీమ్, గొర్రె కాపరుల సంఘం అధ్యక్షుడు మల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామ నవమి వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి

★ తమ అనుచరులతో కలిసి పాల్గొన్న పైలట్



తాండూరు మేజర్ న్యూస్ (ఏప్రిల్ 06)ః తాండూరు పట్టణంలోని వివిధ చోట్ల ఏర్పాటు చేసిన శ్రీరామ నవమి వేడుకల్లో ఆదివారం నాడు తాండూరు తాజా మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి పాల్గొన్నారు.పట్టణంలోని రామ్ మందిర్,సీతారాం పెట్, గణేశ్ టెంపుల్, సాయిపూర్,సీసీఐ కాలనీ, మాల్రెడ్డి పల్లి,ఓల్డ్ తాండూరులో జరిగిన సీతారాముల వారి కళ్యాణోత్సవంలో పైలట్ రోహిత్ రెడ్డి పాల్గొన్నారు.పట్టణం తోపాటు యాలల్ మండలం జుంటిపల్లి, యాలల్, తాండూరు మండలంలోని వివిధ చోట్ల జరిగిన సీత రాముల కల్యాణోత్సవంలో పైలట్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.దేవాలయాల దగ్గర రోహిత్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. చాలా రోజుల తర్వాత తాండురుకు విచ్చేసిన రోహిత్ రెడ్డి వివిధ కార్యక్రమాల్లో జోరుహోరుగా పాల్గొన్నారు. ఎక్కడ చూసినా పైలట్ హైలెట్ గా నిలిచారు.తమ అనుచరులు, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. పైలట్ రోహిత్ రెడ్డి వెంట బిఆర్ఎస్ పార్టీ నేతలు:నర్సిరెడ్డి (రాజు), వెంకట్ రెడ్డి, శ్రీనివాస్ చారి,నర్సింహులు, శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్ యాదవ్,మల్లారెడ్డి,రవీందర్ రెడ్డి, అనంతయ్య, నరేందర్ గౌడ్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## లక్ష్మాపూర్‌లో భక్తిశ్రద్ధలతో సీతారాముల కల్యాణ మహోత్సవం



శామిర్‌పేట, మేజర్ న్యూస్, (ఏప్రిల్,06):మూడు చింతలపల్లి మండలంలోని లక్ష్మాపూర్ గ్రామం ఆదివారం సాంప్రదాయ భక్తి సంద్రంగా మారింది. గ్రామంలోని శ్రీ రాములగుట్ట దేవాలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శ్రీ రామ నవమి ని పురస్కరించుకుని శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించబడింది. ఆలయం చుట్టూ కాంతివంతమైన అలంకరణలు, మంగళవాయిద్యాల నినాదాలు, భక్తుల జయజయకారాలతో ప్రాంగణం పునీతమైంది.ఈ పుణ్యకార్యాన్ని తిలకించేందుకు చుట్టుపక్కల గ్రామాల నుండి పెద్దఎత్తున భక్తులు తరలివచ్చారు. శ్రీ సీతారాముల కళ్యాణ ఘట్టాలను వీక్షించి, స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. గ్రామస్తులు, భక్తులు సహకారంతో నిర్వాహకులు కార్యక్రమాన్ని చక్కగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రాజకీయ, సామాజిక ప్రముఖులు భాగస్వాములయ్యారు. బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి చామకూర మహేందర్ రెడ్డి, మండల అధ్యక్షుడు మల్లేష్ గౌడ్, మాజీ సర్పంచ్ సింగం ఆంజనేయులు, మాజీ ఎంపీటీసీ పారుపల్లి నాగరాజు, జాం రవి, మురళి గౌడ్, బండి జగన్నాథం, కటికల వైద్యనాథ్, మర్యాల వీరేశం గుప్త, గౌటే గోపాల్, గౌటే శ్రీనివాస్, క్యాతం మధు కృష్ణ, చిన్నలచ్చ శ్రీనివాస్ గౌడ్, కటికల గోపి ముదిరాజ్, మాడమైన సత్యనారాయణ, క్యాసారం శ్రీనివాస్ చారి (డాన్), బందెల ప్రభాకర్, చాడ షావుకారి, ఎల్లగౌని బాలేష్ గౌడ్ తదితరులు హాజరై, స్వామివారి ఆశీర్వాదాలను పొందారు.సాంప్రదాయ, ఆధ్యాత్మికతకు ప్రతిరూపంగా నిలిచిన ఈ కళ్యాణ మహోత్సవం గ్రామ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచేలా జరగడం విశేషం.

## సీఎంఆర్ఎఫ్ రిలీఫ్ ఫాండ్ చెక్కు పంపిణి చేసిన మాజి సర్పంచ్ అనంతయ్య



దోమ, మేజర్‌న్యూస్ (ఎప్రిల్ 06)ః దోమ మండల పరిధిలో ని బాస్ పల్లి గ్రామంలోని కుర్వ మహిపాల్ గత కొన్ని నెలల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడి హాస్పిటల్ లో చికిత్స పొంది కోలుకోవడం జరిగింది. వైద్య ఖర్చుల నిమిత్తం సి యం ఆర్ ఎఫ్ అప్లై చేశారు. ఎమ్మెల్యే డాక్టర్ టి.రామోహన్ రెడ్డి ఆదేశానుసారం సీఎంఆర్ఎఫ్ చెక్కు రూ. 60000 లను బాధితునికి గ్రామస్తుల సమక్షంలో మాజీ సర్పంచ్ టీ. అనంతయ్య ఇచ్చారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్రజా పాలనలో భాగంగా ప్రతి పేదవాడికి ప్రభుత్వం అందించే ప్రతి ఫలాలు అందాలని ఆయన తెలియజేయడం జరిగింది. ఇలాంటి పథకం వల్ల పేద ప్రజలకు వైద్యం సులభంగా అందుతుందని ఆయన అన్నారు. ఇలాంటి అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మల్లారెడ్డి, జి.కృష్ణ, ఎం కృష్ణయ్య, టి వెంకటయ్య, అశోక్,యాదగిరి, మొగులయ్య, రాములు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగ శ్రీ సీతారాముల కల్యాణోత్సవం





బొంరాస్‌పేట్, మేజర్‌న్యూస్ (ఎప్రిల్ 06)ః బొంరాస్ పేట్, శ్రీరామ నవమి సందర్భంగా బొంరాస్ పేట్ మండల కేంద్రంలో ఆదివారం నాడు కన్నుల పండగ శ్రీ సీతారామ, కల్యాణోత్సవం కన్నుల పండగ అంగారంగా వైభవంగా జరిగింది. భక్తులు చుట్టుపక్కల గ్రామాల నుండి భారీగా మహిళలు చిన్నారులు సైతం కుటుంబ సమేతంగా భారీగా తరలివచ్చి కమాన్యమైన రాములోరి కళ్యాణం కనులారా చూసి తరించారు. వివిధ పార్టీలకు చెందిన ప్రముఖులు సైతం శ్రీరాముని కళ్యాణోత్సవానికి హాజరై భక్తపార్వశాలయ్యారు. మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి, చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేష్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నరసింహులు గౌడ్, పిఎస్ఎస్ చైర్మన్ జయ కృష్ణ, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రామచంద్రారెడ్డి, ముఖ్య అతిథులుగా పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామివారి ఆశీర్వాదం పొందారు. స్వామివారి కళ్యాణానికి తిలకించడానికి వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా అన్ని జాగ్రత్తలు చేపట్టారు, వచ్చిన భక్తులకు తాగడానికి మంచినీరు, మజ్జిగ, అన్నదానం ఏర్పాట్లు చేయడంతో, అన్నప్రసాదాలు స్వీకరించారు. ప్రతి సంవత్సరం నిర్వహించే ఆనవాయితీ ప్రకారం స్వామివారికి అలంకరించిన పట్టు వస్త్రాలు, అలంకారాలు వస్తువులు, పళ్ళు, పువ్వులు తదితర వస్తువులు స్వామివారికి అలంకరించిన వస్తువులను వేలం పాట నిర్వహించారు. వచ్చే సంవత్సరానికి స్వామి వారి కల్యాణోత్సవం కొరకు కొందరు భక్తులు ముందుకు వచ్చి నిర్వాహనకు అయ్యే ఖర్చులకు సైతం దాతలు ముందుకు వచ్చి తమ వంతు సహకారంగా కొంత నిధులు డొనేట్ చేశారు. కార్యక్రమంలో కోవూరు వీరేశం, మహంతిపూర్ మాజీ సర్పంచ్ మైపాల్, జగదీష్ సాగర్, అడ్వకేట్ సంతోష్ కుమార్, సంగేపల్లి నరసింహులు, కిష్టప్ప, సేరీ నారాయణరెడ్డి, కోట్ల యాదగిరి, మహేందర్, శ్రావణ్ గౌడ్, రమణారెడ్డి, లచ్చప్ప తదితరు నాయకులు పాల్గొన్నారు.

# బావిలో పడి వ్యక్తి మృతి

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (ఏప్రిల్ 06)ః బావిలో పడి వ్యక్తి మృతి చెందిన ఘటన కుల్కచర్ల మండల కేంద్రంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కుల్కచర్లకు చెందిన శివాని లక్ష్మయ్య (55) గత కొన్ని రోజులుగా మతిస్థిమితం కోల్పోయి తిరుగుతున్నాడు. కాగా గత మూడు రోజులుగా ఇంటి నుండి వెళ్లిన లక్ష్మయ్య ఇంటికి రాకపోవడంతో కుటుంబీకులు చుట్టుపక్కల బంధువుల దగ్గర వెతికిన ఆచూకీ లభించలేదు ఆదివారం కుల్కచర్ల ఓ బావి దగ్గర వ్యక్తి మృతి చెందాడని అటుగా వెళ్లిన మేకల కాపరులు పోలీసులకు చెప్పడంతో సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు శివాని లక్ష్మయ్యగా గుర్తించి మృతికి గల వివరాలు సేకరిస్తున్నారు.

# రమణీయం రాములోరి కళ్యాణం

## కన్నుల పండువగా శ్రీరామనవమి వేడుకలు





షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 06):షాద్‌నగర్ నియోజకవర్గంలోని కేశంపేట, కొందుర్గు, కొత్తూరు, నందిగామ, ఫరూఖ్‌నగర్, జిల్లేడ్ చౌదరిగూడ మండలాల్లో ఆదివారం శ్రీరామనవమి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. గ్రామీణ ప్రాంతాల్లోని ఆలయాలతో పాటు పట్టణ ప్రాంతాల్లోని ఆలయాల్లో నిర్వహించిన సీతారాముల కళ్యాణ వేడుకల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్న ప్రసాదాలు స్వీకరించారు. పట్టణంలోని జానంపేట వెంకటేశ్వర స్వామి ఆలయంలో మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింలు ఆద్వర్యంలో శ్రీరామనవమి వేడుకలకు ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. ఆదివారం ఆలయంలో నిర్వహించిన కళ్యాణ వేడుకకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్, బీజేపి నాయకులు అందెబాబయ్య తో పాటు పలు రాజకీయ పార్టీలకు చెందిన నేతలు హాజరయ్యారు. కళ్యాణ మహోత్సవం ముగిసిన తరువాత నిర్వాహకులు ఏర్పాటు చేసిన అన్నవితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. అదేవిదంగా పట్టణంలోని



ఆఫీసర్స్ కాలనీలో ఆంజనేయస్వామి దేవాలయంలో, పద్మావతి కాలనీలో గల శివమారుతీ గీత అయ్యప్ప మందిరంలో, చౌడమ్మ గుట్ట అభయాంజనేయ స్వామి ఆలయ ఆవరణలో సీతారాముల క ళ్యాణం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

# సీతారాముల కళ్యాణ, విగ్రహ ప్రతిస్టాపన కార్యక్రమంలో పాల్గొన్న

## - మహేందర్‌రెడ్డి, మనోహర్‌రెడ్డి, రోహిత్‌రెడ్డిలు





పెద్దేముల్ , మేజర్‌న్యూస్(ఎప్రిల్ 06): పెద్దేముల్ మండల గాజీపూర్, తట్టెపల్లి గ్రామంలో అదివారం జరిగిన సీతారాముల కళ్యాణం , తట్టెపల్లిలో జరిగిన విగ్రహ ప్రతిస్టాన కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వ చీఫ్ పట్నం మహేందర్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి, తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డిలు పాల్గొన్నారు. వారితో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు



కరుణం పురుషోత్తమ రావు, మాజీ జడ్పీటీసీ ధారాసింగ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోపాల్, డీసీసీబీ మాజీ డైరక్టర్ నారాయణగౌడ్, జిల్లా యువ నాయకుడు రుద్రారం మైపాల్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీలు శంకర్ నాయక్, గెమ్యా నాయక్, ధన్‌సింగ్, తట్టెపల్లి పీఏసీఎస్ వైస్ చైర్మన్ ఆంజప్ప, డైరక్టర్ మల్లెశం, మాజీ సర్పంచ్‌లు ప్రకాశం, జనార్ధన్‌రెడ్డి , వెంకటేశం, భరత్, మాజీ ఉప సర్పంచ్ కిష్టప్ప, నాయకులు రుక్మాపూర్ రమేష్, శ్రీనివాస్, లాల్‌రెడ్డి, తో పాటు తదితరులు సీతారాముల కళ్యాణంతో పాటు తట్టెపల్లి గ్రామంలోని ఆంజనేయ స్వామి దేవాలయంలో జరిగిన విగ్రహ ప్రతిస్టాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు భక్తి భావాన్ని పెంపోందించుకోవాలన్నారు. అనంతరం ఆయా గ్రామాలల్లో తెలంగాణ ప్రభుత్వ చీఫ్ పట్నం మహేందర్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి, తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డిలకు ఆయా గ్రామాలల్లో భక్తులు ఘనంగా సన్మానం చేశారు.

# ఘనంగా శ్రీరామ నవమి వేడుకలు

- అంగరంగ వైభవంగా సీతారామ కళ్యాణం
- అన్నప్రసాద కార్యక్రమానికి 51000 చెక్కు అందజేసిన బట్టు శ్రీనివాస్



యాచారం,మేజర్ న్యూస్ (6 ఏప్రిల్ ): యాచారం మండల కేంద్రంలోని యాచారం, నంది వనపర్తి,నజ్దిక్ సింగారం, నల్లవెల్లి, మాల్ కేంద్రాల్లో శ్రీ సీతారామ ఆలయల్లో శ్రీరాముని, సీత దేవి కళ్యాణ మహెూత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివారం నల్లవెల్లి బొగ్గుల గట్టు శ్రీ సీతారామచంద్ర స్వామి కొండ పైన కళ్యాణానికి విచ్చేసిన భక్తులకు అన్నదాన ప్రసాదానికి, ఆలయ కమిటీ చైర్మన్ గండికోట యాదయ్యకు కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్ 51000 రూపాయల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ డైరెక్టర్లు, నల్లవెల్లి మాజీ సర్పంచ్ దేరంగుల రాజు, నల్లవెల్లి మాజీ ఎంపిటిసి లక్ష్మీపతి గౌడ్, ఓరుగంటి యాదయ్య, బోధనం పల్లి బుచ్చిరెడ్డి, ఎమ్మె అయిలయ్య, కాసాని సత్యనారాయణ, పొన్నగంటి మోహన్, కాసాని రవి, గొరిగే హరికిషన్, వరికుప్పల వెంకటేష్, రత్నాల జంగయ్య, గోవింద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# కన్నుల పండువగా సీతారాముల కళ్యాణం

## -ఆయా గ్రామాల్లో సీతారామచంద్రమూర్తి కళ్యాణం







చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 6): చేవెళ్ల మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో ఆదివారం శ్రీరామనవమి వేడుకలు ఘనంగా జరిగాయి. స్వామివారికి ప్రజాప్రతినిధులు పట్టువస్త్రాలు, తలంబ్రాలు సమర్పించారు. ఉదయం 11:45 గంటలకు సీతారాముల కళ్యాణం వేదపండితుల మంత్రలతో కన్నుల పండువగా జరిపించారు. చేవెళ్ల పట్టణ కేంద్రం, రామన్నగూడలో ఎమ్మెల్యే కాలె యాదయ్య సీతారాముల కళ్యాణంలో పాల్గొని పూజలు నిర్వహించారు. కౌకుంట్ల గ్రామంలో డీసీఎంఎస్ మాజీ చైర్మెన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి దంపతులు, దామరిగిద్దలో మాజీ సర్పంచులు వెంకటేశంగుప్తా, మధుసూదన్‌గుప్తా దంపతులు, ముడిమ్యాలలో పీఏసీఎస్ చైర్మెన్ గోనె ప్రతాప్‌రెడ్డి దంపతులు సీతారాముల కళ్యాణంలో పాల్గొని స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... కోరిన కోరికలు తీర్చే కోదండరాముడి కళ్యాణాన్ని లోకకళ్యాణం కోసం జరుపుకుంటామని, పరమపవిత్రమైన స్వామివారి కళ్యాణాన్ని భక్తిశ్రద్ధలతో మనమంతా శ్రీరామచంద్రమూర్తిని కొలుస్తామని తెలిపారు. అనంతరం ఆయా గ్రామాల్లో జరిగిన సీతారాముల కళ్యాణంలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. మండలంలోని ఇబ్రహీంపల్లి గ్రామంలో మాజీ సర్పంచ్ ఎన్ను జంగారెడ్డి దంపతులు, ఊరెళ్లలో వైస్ ఎంపీపీ కర్నె శివప్రసాద్ దంపతులు, పామేన గ్రామం మాజీ సర్పంచ్ గోపాల్‌రెడ్డి, దంపతులు, మల్లారెడ్డిగూడలో మాజీ సర్పంచ్ మోహన్‌రెడ్డి దంపతులు, ఆయా గ్రామాల్లోని మాజీ సర్పంచ్‌లు సీతారాముల కళ్యాణాన్ని ఘనంగా జరిపించారు. చేవెళ్ల గ్రామానికి చెందిన చిల్కూరి శ్రీనివాస్ కుమారుడు చిల్కూరి భవిక్ శ్రీరాముని వేషాధారణతో ఆకట్టుకున్నాడు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీపీలు మంగలి బాల్‌రాజ్, విజయలక్ష్మిరమణారెడ్డి, విజయభాస్కర్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ మర్పల్లి మాలతీకృష్ణారెడ్డి, చేవెళ్ల సహకార సంఘం చైర్మెన్ దేవర వెంకట్‌రెడ్డి, చేవెళ్ల మాజీ సర్పంచ్ బండారి శైలాజాఆగిరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్, గ్రామ పెద్దలు, నాయకులు, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### చౌదరిగూడ సర్వేనంబర్ 869 ప్రభుత్వ స్థలాల్లో అక్రమ నిర్మాణాలు

# పట్టించుకోని రెవెన్యూ అధికారులు



ఘట్‌కేసర్, మేజర్‌న్యూస్(ఏప్రిల్, 06): చౌదరిగూడలోని సర్వేనంబర్ 869 ప్రభుత్వ స్థలాల్లో అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు. ప్రభుత్వ స్థలాలను కాపాడాల్సిన రెవెన్యూ అధికారులు అలసత్వం ప్రదర్శిస్తుండటంతో అక్రమార్కులు రెచ్చిపోతున్నారు. రాత్రికి రాత్రే నిర్మాణాలను చేపట్టడంతో పాటుగా సెలవు దినాల్లో మరింత స్పీడ్ పెంచి నిర్మాణాలను పూర్తి చేస్తున్నారు. అధికారులతో బ్రోకర్లు కుమ్మక్కై నిర్మాణాలు చేపడుతూ అమాయక పేదలకు అంటగడుతన్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీనిపై సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి అక్రమ నిర్మాణాలు తొలగించి ఫెన్సింగ్ ఏర్పాటు చేసి స్థలాలను కాపాడాలని ఫిర్యాదుదారులు పేర్కొంటున్నారు.

## బెల్కటూర్ లో ఘనంగా సీతారాముల కళ్యాణం పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి



తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (ఏప్రిల్ 06):ఘనంగా సీతారాముల కళ్యాణం ఉత్సవం అంగరంగ వైభవంగా తాండూరు మండల పరిధిలోని బెల్కటూరు గ్రామంలో మాజీ సర్పంచ్ మదన్మోహన్ ఆధ్వర్యంలో ఆదివారం ఆంజనేయస్వామి ఆలయంలో ఘనంగా నిర్వహించారు ఈ కళ్యాణోత్సవానికి ముఖ్య అతిథులుగా తాండూర్ మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి కళ్యాణోత్సవంలో పాల్గొనడానికి వచ్చిన సందర్భంగా గ్రామ మాజీ సర్పంచ్ మదన్మోహన్ శాలువాతో సన్మానించారు అనంతరం ఆయన మాట్లాడుతూ సీతారాముల ఆశీస్సులు ప్రజలకు ఎల్లవేళలా ఉండాలని ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఆ భగవంతున్ని కోరుతున్నానని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో తాండూరు మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వీరేందర్ రెడ్డి, సంగప్ప, ఉమా శంకర్, శకుంతల, చంద్రశేఖర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, గ్రామ పెద్దలు, గ్రామ యువకులు భక్తులు పాల్గొన్నారు.

## పరిగి పట్టణ బీజేపీ ఆధ్వర్యంలో బీజేపీ వేడుకలు

పరిగి మేజర్ న్యూస్ (ఏప్రిల్ 06): పరిగి పట్టణ శాఖ ఆధ్వర్యంలో 45వ బీజేపి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బీజేపి జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఆదివారం పరిగి పట్టణ మున్సిపల్ కేంద్రం లోని గాంధీ చౌక్ మరియు కోర్టు సర్కిల్ దగ్గర ఘనంగా నిర్వహించి పార్టీ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ మరియు పండిత్ దీన్ దయాల ఉపాధ్యాయ, అటల్ బీహార్ వాజ్ పేయికి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా పార్టీకి చేసినటువంటి సేవలను గుర్తుచేసుకొని పార్టీ యొక్క ఆవిర్భావం అంత్యోదయ సిద్ధాంతం నుంచి దేశంలోని చిట్టచివరి పేదవానికి కూడా ప్రభుత్వ ఫలాలు అందాలనే ఉద్దేశంతో మరియు దేశభక్తి జాతీయ భావాన్ని పెంపొందించే విధంగా పార్టీ యొక్క మూల సిద్ధాంతాన్ని అద్వానీ , నేడు అమిత్ షా, జేపీ నడ్డా కొనసాగిస్తూ నరేంద్ర మోడీ లాంటి బలమైన నేత ను నేడు భారతదేశానికి అందించినటువంటి గొప్ప పార్టీ భారతీయ జనతా పార్టీ అన్నారు . ఇలాంటి పార్టీ యొక్క 45వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ జెండా ఆవిష్కరణ చేయడం తదుపరి కుటుంబ సభ్యుల మధ్యన జరుపుకొని మిఠాయిలు పంచుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బి రామచందర్, జిల్లా ఉపాధ్యక్షులు వి రాము యాదవ్, జిల్లా కార్యదర్శి పెంటయ్య గుప్తా, పట్టణ అధ్యక్షులు గుండె పల్లి బాలకృష్ణారెడ్డి, ఓబీసీ మోర్చా అసెంబ్లీ కన్వీనర్ విజయ్ కుమార్, పట్టణ కమిటీ సభ్యులు గుర్రపు రాజ్ కుమార్, కోళ్ల నరసింహ, వార్ల ఆంజనేయులు, సాయి మహారాజ్,ఎర్రగడ్డ పల్లి రమేష్, అనిల్ కుమార్,మూడవత్ రాజు,శ్రీనివాస్ నాయక్, ఎస్పి శ్రీనివాస్, మందుల బాలరాజ్, ముకుంద శ్రీనివాస్, రాజు నాయక్, కళ్లెట్ల రాజేందర్,నారాయణ, ఓం నాథ్ తదితరులు పాల్గొన్నారు.

## కుల్కచర్లలో ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 06): కుల్కచర్ల మండల కేంద్రంలోని బిజెపి మండల అధ్యక్షుడు గుడల వెంకటేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కరణం ప్రహ్లాద్ రావు పాల్గొని మాట్లాడుతూ... భారతీయ జనతా పార్టీ 1980 ఏప్రిల్ 06 తేదీన ఆవిర్భవించి నేటితో 45 సంవత్సరాలు పూర్తి చేసుకుందన్నారు. రానున్న రోజులలో బీజేపీ తెలంగాణలో కూడా అధికారంలోకి వస్తుందని, ప్రజలను బిఆర్ఎస్, కాంగ్రెస్ మాయ మాటలతో నమ్మించి మోసం చేశాయని, 10 సంవత్సరాలు పాలించిన బిఆర్ఎస్ తెలంగాణ ను అప్పుల కుప్పగా చేసిందన్నారు. ఇప్పుడు వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారెంటీల పేరుతో గెద్దె నెక్కి అమలు చేయడంలో అడ్రస్ లేకుండా పోయిందని, ఈ రెండు పార్టీలు ఉచిత పథకాల పేరుతో రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మారుస్తున్నాయన్నారు. తెలంగాణలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల లో బీజేపీ అధిక మొత్తంలో సీట్లను కైవసం చేసుకొని సత్తా చాటుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని బిజెపి నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సెంట్రల్ అడ్వైజరీ కమిటీ మెంబర్ ఘణపురం వెంకటయ్య గౌడ్, స్టేట్ కౌన్సిల్ మెంబర్ కాటన్ పల్లి అంజిలయ్య, మహిళ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సౌమ్య రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు గాదె మహిపాల్, బీజేపీ నాయకులు చంద్రలింగం, మోనాచారి, బిచ్చయ్య, భీమయ్య, కొండ ఆంజనేయులు, బీజేవైఎం పరిగి అసెంబ్లీ కన్వీనర్ గడుసు మహిపాల్, ఓబీసీ మోర్చా అధ్యక్షులు చలివేంద్రం మహేష్, గిరిజన మోర్చా అధ్యక్షులు మహేష్, పెర్మల వెంకటేష్, కాటన్ పల్లి ప్రవీణ్, పోమాల నరేష్, వర్వాల అంజిలయ్య, గాదె మల్లేష్, గోపాల్, ఘణపురం ఆంజనేయులు, కృష్ణయ్య, నర్సింలు, బైకాడి వెంకటేష్, దర్యా, శివ, శ్రీను, ధనుంజయ్, సంతోష్, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన గ్రంథాలయ చైర్మన్ రాజేష్ రెడ్డి





బొంరాస్‌పేట్, మేజర్‌న్యూస్ (ఎప్రిల్ 06): బొంరాస్ పేట్ మండల పరిధిలో ఆదివారం నాడు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేష్ రెడ్డి స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి పాలు అభివృద్ధి పథకాలకు శ్రీకారం చుట్టారు. ఆదివారం నాడు మండల కేంద్రం ఐకెపి ఆధ్వర్యంలో మంజూరైన మహిళా శక్తి క్యాంటీన్ ప్రారంభోత్సవం ఆయన ప్రారంభించారు, అనంతరం జానకంపల్లి గ్రామంలో సి ఆర్ ఆర్ నిధులతో పది లక్షల రూపాయలతో నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులకు పార్టీ నాయకులతో కలిసి భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం ప్రతి మండలానికి కొడంగల్ నియోజకవర్గనికి, పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేస్తూ ప్రతి గ్రామానికి ప్రతి వ్యక్తికి మేలు కలగాలని సీఎం రేవంత్ రెడ్డి కొడంగల్ నియోజకవర్గం ఇన్చార్జి తిరుపతిరెడ్డి లు ఎంతో దృఢ సంకల్పంతో మేలు చేయాలని ఉద్దేశంతో ముందుకు వెళ్తున్నారని అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నరసింహులు గౌడ్, పి ఎస్ ఎస్ సి చైర్మన్ జయకృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి రామచంద్రారెడ్డి, కిష్టప్ప, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అంజయ్య, ఐకెపి ఏపీఎం సాయన్న, సీసీ యాదయ్య, వీఎన్ఏ రామచందర్, వెంకటేష్, ఐకెపి సిబ్బంది ఆయా మహిళా సంఘాల అక్షరాల్లు, మొగులప్ప, అనంతయ్య వెంకటప్ప,తదితరులు పాల్గొన్నారు.

## మర్పల్లి లో ఘనంగ బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

★ పాల్గొన్న ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి వికారాబాద్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే పెద్దింటి నవీన్ కుమార్



మర్పల్లి, మేజర్‌న్యూస్ (ఎప్రిల్ 06): భారతీయ జనతా పార్టీ అవిర్భవ దినోత్సవం సందర్భంగా మర్పల్లి మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు రమేశ్వర్ అధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేశారు.అనంతరం మండల పరిధిలో వివిధ గ్రామాల్లో జెండఈ సందర్భంగా వారు మాట్లాడుతు శ్యామాప్రసాద్ ముఖర్జీ వేసిన పునాదులపై నిర్మితమై...దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రవచించిన ఏకాత్మ మానవతావాదానికి కట్టుబడి...పంక్తిలో చివరి వ్యక్తికి తొలి ప్రయోజనం చేకూరాలన్న అంత్యోదయ ఆచరిస్తూ...అటల్, అద్వానీ తదితర అగ్రనేతల మార్గదర్శనంలో..అమిత్ షా , జేపీనాడ్డా గారి నాయకత్వంలో ప్రపంచంలో అతిపెద్ద పార్టీగా అవతరించి...నరేంద్ర మోదీ నేతృత్వంలో ప్రపంచంలో భరతమాతను విశ్వ గురువుగా నిలిపే యజ్ఞంలో భాగమైని అన్నారు భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు, అభిమానులు, మద్దతుదారులకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు.తెలియజేసారు ఈకార్యక్రమంలో , బలరాం గౌడ్, ప్యాట్, శంకర్,మలేష్,యాదవ రెడ్డి,జైపాల్ శ్రీమంత్ కుమార్, మహేష్,జైపాల్ మధు, శేఖర్, నగేష్, లక్ష్మిమన్, మలేష్, శుభాష్, మైపాల్ రెడ్డి, సురేష్, ప్రవీణ్,జగన్ తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్‌లను బీసీ ఏ లోకి మార్చాలి

రాష్ట్ర అధ్యక్షుడు జగన్‌మోహన్ ముదిరాజ్



కొడంగల్, ఏప్రిల్ 6 (మేజర్ న్యూస్): ముదిరాజ్‌లను బీసీ డీ నుంచి ఏ లోకి మార్చాలని రాష్ట్ర అధ్యక్షుడు జగన్‌మోహన్ ముదిరాజ్ డిమాండ్ చేశారు. స్థానిక ముదిరాజ్ భవనంలో కొడంగల్ నియోజకవర్గ ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. ప్రభుత్వం వెంటనే బీసీ ఏలోకి మార్చేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ముదిరాజ్‌లను బీసీ డీ నుంచి ఏ లోకి మార్చేందుకు సుప్రీం కోర్టులో పిటిషన్ వేయగా బీసీ కమిషన్ నివేదిక అందించాలని కోర్టు సూచించడం జరిగిందన్నారు. నివేదిక అందించడంలో జాప్యం జరగడంతో సమస్య పరిష్కారానికి నోచుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. 15 రోజుల్లో బీసీ ఏ లోకి మార్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. లేని పక్షంలో లక్ష మందితో సమావేశం నిర్వహిస్తామన్నారు. అదే విధంగా వేయి కోట్లతో ప్రత్యేక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేస్తూ మత్స్య పరిరక్షణ చట్టం అమలు, అన్నీ జిల్లాల్లో మత్స్యశాఖలు, ఫిషరీస్ సొసైటీల ఏర్పాటు, తెలంగాణ ఫిషరీస్ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో బీసీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు నాగమోని రాములు, ముదిరాజ్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూర వెంకటయ్య, వెంకటయ్య, కోట్ల మహిపాల్, మాటూర్ హనుమంతు, శేఖర్, తలారి శేఖర్, జయకృష్ణ, నంచర్ల గోపాల్, నెల్లి రాములు, తలారి వెంకట్, హన్మప్ప, విజయ్‌కుమార్, మల్లేశ్, నర్సప్ప, కిష్టప్ప, కుర్మయ్య, సాయిలు, బీ.బాల్‌రాజ్, కృష్ణ, దేవరాములు, హరి, వెంకట్, సాయప్ప, కృష్ణ, ఆశప్ప తదితరులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమమే.. కాంగ్రెస్ ప్రభుత్వం ధ్యేయం

★ పరిగి మండల మాజీ వైస్ ఎంపీపీ కావలి సత్యనారాయణ



పరిగి మేజర్ న్యూస్ (ఏప్రిల్ 06): పేదల సంక్షేమమే.. కాంగ్రెస్ ప్రభుత్వం ధ్యేయమని పరిగి మండల మాజీ వైస్ ఎంపీపీ కావలి సత్యనారాయణ అన్నారు. ఆదివారం పరిగి మండల పరిధిలోని రంగంపల్లి గ్రామంలో రేషన్ షాపులో ప్రభుత్వం నూతనంగా ప్రవేశ పెట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఒకప్పుడు నిరుపేదలు పండగ వస్తే తప్ప సన్న బియ్యం చూసేవారు కాదని కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చాక ఇకపై ప్రతిరోజు పేదలు సన్నబియ్యంతో పండగ చేసుకోవచ్చని అన్నారు. సంపన్నులకు ఏ మాత్రం తక్కువ కాకుండా సమానంగా పేదలకు సన్న బియ్యం పంపిణీ ప్రజా ప్రభుత్వం పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం ధ్యేయమని అన్నారు. చెప్పిన మాట ప్రకారం ఎంతో చిత్తశుద్ధితో పేదలకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలంగాణ ప్రజలు రుణపడి ఉంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎల్ శేషిరెడ్డి, పి వీరారెడ్డి, కే రాజేందర్రెడ్డి, ముష్టి కృష్ణ, పి కృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ సక్రియ నాయక్, దిర్సంపల్లి నారాయణరెడ్డి, కుంటిఎల్లన్నగారి శేఖర్ రెడ్డి, గొల్ల అంజిలయ్య, పరిగి హనుమంతు, ఇంటింటి నరసింహులు, లోడుగు రాజు,బడేంపల్లి కృష్ణయ్య మరియు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## సన్న బియ్యంను పంపిణీ చేసిన మాజీ సర్పంచ్ టి.అనంతయ్య

దోమ, మేజర్‌న్యూస్ (ఎప్రిల్ 06): తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన చౌక ధరల దుకాణం ద్వారా సన్న బియ్యం పంపిణి కార్యక్రమాన్ని దోమ మండల పరిధిలో ని బాస్ పల్లి గ్రామంలో రేషన్ డీలర్ గ్రామస్తుల సమక్షంలో మాజి సర్పంచ్ టీ. అనంతయ్య చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాజీ సర్పంచ్ టీ. అనంతయ్య మాట్లాడుతూ గత ప్రభుత్వం దొడ్డు బియ్యం పంపిణీ చేసేది ఆ బియ్యాన్ని పేద ప్రజలు తినకుండా అమ్ముకునేవారు అది గుర్తించిన మన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలోని ప్రతిఫలాలు పేదలకు అందాలని ఈ సన్నబియ్యం కార్యక్రమాన్ని ప్రవేశపెట్టింది అని వారు అన్నారు. ఈ పథకంతో పేదలకు ఎంతో మంచి జరుగుతుందని ఆయన కొనియాడారు. ఈ



కార్యక్రమంలో రేషన్ డీలర్ నరేందర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులుమల్లారెడ్డి, జి.కృష్ణ, ఎం కృష్ణయ్య, టి. వెంకటయ్య, అశోక్,యాదగిరి, మొగులయ్య, రాములు, టి. రాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామమహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ధర్మాన్ని తూచా తప్పకుండా పాటించిన ప్రజా పాలకుడు శ్రీరాముడు

–కొత్తూర్ మారుతి హనుమాన్ దేవాలయంలో వైభవంగా సీతారాముల కళ్యాణం –ముఖ్యఅ తిధిగా హాజరైన షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎంపిపిలు



కొత్తూర్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 06): ధర్మాన్ని తూచా తప్పకుండ పాటించిన ప్రజాపాలకుడు శ్రీరాముడని షాద్‌నగర్ ఎమ్మెల్యే , తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వరంగసంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. ధర్మపరిరక్షణకు నిదర్శనమైన శ్రీరాముడి జీవితం యావత్ ప్రపంచానికి ఆదర్శమని ఆయన పేర్కొన్నారు. కొత్తూర్ మున్సిపాలిటిపరిధిలోని మారుతి హనుమాన్ దేవాలయంలో ఆదివారం సీతారాముల కళ్యాణోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎంపిపిలు జాండగూడెం వేణుగోపాల్‌గౌడ్, శివశంకర్‌గౌడ్‌లు ముఖ్య అతిధులుగా హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించార. ఈ మండలంలోని వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, స్థానిక భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనగా వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య సీతారాముల కళ్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే వీర్లపల్లి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ను కాంగ్రెస్ మున్సిపాలిటీ అధ్యక్షుడు జండగూడెం సుదర్శన్‌గౌడ్ శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేవాలయం బాగుంటే ఊరు బాగుంటుందని, ఊరు బాగుంటే దేశం బాగుంటుందన్నారు. భక్తి అన్న విత్తనం మానవత్వాన్ని పెంచుతుందని అందుకని మన దేవాలయాలను కాపాడుకొని భావితరాలకు ఆదర్శంగా నిలువాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కోరారు. ఈ కార్యక్రమంలో దంగు శ్రీను, మాజీ ఎంపిటిసిలు కుమారస్వామి గౌడ్, కొమ్ము కృష్ణ, కాంగ్రెస్ ఎస్సీసెల్ నియోజకవర్గ అధ్యక్షులు కర్రోళ్ల సురేందర్, కాంగ్రెస్ నాయకులు, భక్తులు కటికే రాజు,అంజయ్య, జంగ నరసింహ, నరసింహగౌడ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కొల్కులపల్లిలో ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

★పార్టీ శ్రేణులతో కలిసి జెండాను ఎగురవేసిన బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కాసుల వెంకటేష్



మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 06): మాడ్గుల మండలం కొల్కులపల్లి గ్రామంలో ఆదివారం భారతీయ జనతాపార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను బిజెపి నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు కాసుల వెంకటేష్ ముఖ్య అతిధిగా హాజరై పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి బిజెపి జెండాను ఎగురవేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవతావాద సైద్ధాంతికతతో అటల్ బిహారి వాజ్ పాయ్, ఎల్.కె అద్వానీ తదితర అగ్రనేతల మార్గదర్శకత్వంలో 1980 ఏప్రిల్ 6న భారతీయ జనతా పార్టీ ఆవిర్భవించినట్లు కాసుల తెలిపారు. 44 వసంతాలు పూర్తిచేసుకున్న బీజేపి దేశంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీగా అవతరించినట్లు ఆయన వివరించారు. కేంద్రంలోని నరేంద్రమోది ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలతో భారతదేశం ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలుస్తున్నట్లు కాసుల వెంకటేష్ వివరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి, బిజెపి మోర్చాల నాయకులు మట్ట వెంకటేష్ గౌడ్, కాసుల శ్రీరాములు, యాచారం రమేష్, మధు, జంగయ్య, శేఖర్, శ్రీకాంత్, శివ, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# అన్ని కులమతాలకు సామాజిక సమానత్వం కాంగ్రెస్ ధ్యేయం

## ★జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాన్ని ప్రారంభించిన దేప భాస్కర్ రెడ్డి





జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 06):దేశంలో అన్ని కుల మతాలకు సామాజిక సమానత్వం కల్పించడమే కాంగ్రెస్ ధ్యేయమని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి అన్నారు. ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి పిలుపుమేరకు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు జల్ పల్లి మున్సిపాలిటీలో జల్ పల్లి కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ షేక్ జహంగీర్, కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమానికి జెండా ఊపి ప్రారంభించిన మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి. ఈ సందర్భంగా భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదంతో కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగాన్ని పరిరక్షిస్తుందన్నారు. ప్రజాస్వామ్యాన్ని రాజ్యాంగాన్ని అవహేళన చేస్తున్న మోడీ ప్రభుత్వం విధానాలను ప్రజలకు వివరించాలని పార్టీ నేతలు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సామాజిక న్యాయం, నిరుద్యోగ సమస్యలు, రైతుల సమస్యలు, మహిళా సాధికారత, విద్య, ఆరోగ్యం, పౌర హక్కుల పరిరక్షణ వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించనున్నామని తెలియజేశారు. జనవరిలో పార్లమెంట్ వేదికగా కేంద్రమంత్రి అమిత్ షా అంబేద్కర్ పై చేసిన వాక్యాలపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ, రాజ్యాంగ విలువలని గౌరవిస్తూ రాజ్యాంగాన్ని కాపాడే బాధ్యత కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఉందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ కౌన్సిలర్లు కే లక్ష్మీనారాయణ, బుడుమల యాదగిరి, యూసుఫ్ ఖాద్రి, శ్రీనివాస్, నవీన్ గౌడ్, ఏఎంసి సిహెచ్ యాదయ్య, మాజీ కార్పొరేటర్ భాస్కర్ రెడ్డి, పుట్టగళ్ల జగన్, ధనరాజ్ గౌడ్, నియోజకవర్గ ఎస్టీ సెల్ ప్రెసిడెంట్ శ్రీధర్, యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ సుభాన్ యాదవ్, పజిల్ ఖాద్రి, చంద్రమౌళి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆర్కపల్లిలో మజ్జిగ పంపిణీ కేంద్రాన్ని ప్రారంభించిన మాజీ సర్పంచ్



మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 06): మాడ్గుల మండలం ఆర్కపల్లి గ్రామంలో వేసవి ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకొని గ్రామానికి చెందిన ఎస్.ఎస్.ఏ కిరాణ అండ్ జనరల్ స్టోర్ యజమాని సిరుసవాడ వెంకటేష్ ప్రజాపతి ఆధ్వర్యంలో ఆదివారం ప్రజలకు ఉచితంగా మజ్జిగ పంపిణీ కేంద్రాన్ని ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమానికి గ్రామ తాజా మాజీ సర్పంచ్ ఏర్పుల జంగయ్య ముఖ్య అతిధిగా హాజరై గ్రామస్థులు, కాంగ్రెస్ నాయకులతో కలిసి మజ్జిగ పంపిణీ కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వేసవిలో వ్యవసాయపనులకు వెళ్ళే రైతులు, రైతు కూలీలు మొదలు బాటసారులు, గ్రామస్థులందరికి ఉచితంగా మజ్జిగ పంపిణీ చేస్తున్న వెంకటేష్ ప్రజాపతిని అభినందించారు. అంతకుముందు కేంద్రం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిధిగా హాజరైన ఏర్పులను నిర్వాహకులు శాలువాలతో సత్కరించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నేత దండు శేఖర్‌గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షులు కల్లు తిరుపతిరెడ్డి, గ్రామస్థులు, నాయకులు తోలు బిక్కయ్య, గునిగంటి శ్రీశైలం, దండు రవి, కావలి వెంకటయ్య పాల్గొన్నారు.

# హనుమాన్ విజయయాత్రను విజయవంతం చేయాలి



మహేశ్వరం,మేజర్‌న్యూస్ (ఏప్రిల్6):మహేశ్వరం నియోజకవర్గం ఈనెల 12వ తారీఖున నిర్వహిస్తున్న బైక్ ర్యాలీ మనసాన్ పెల్లి నుండి తుక్కుగూడ వరకు నిర్వహిస్తున్న హనుమాన్ విజయ యాత్ర గోడ పత్రికను సీతారాముల కళ్యాణం సందర్భంగా విడుదల చేశారు ,ఈ సందర్భంగా తుక్కుగూడ మాజీ చైర్మన్ మధుమోహన్ మాట్లాడుతూ హనుమాన్ విజయ యాత్రకు ప్రతి హిందూ బంధువు కదలిరావలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో

అడ్వకేట్ అశోక్ గారు నిమ్మ దామోదర్ రెడ్డి, పులిమామిడి సురేష్ గౌడ్ , జమాల్పూర్ కిషన్, ఎల్కా యాదగిరి గౌడ్, వంగ రామచంద్ర రెడ్డి, జమాల్పూర్ రఘునాథ్, బాలచందర్, జమాల్పూర్ పవన్, కాటం ఆంజనేయులు, లింగం ఆంజనేయులు, లింగం తిరుమలేష్, బొడ్ల శ్రీనివాస్ గుప్తా, మహేశ్వరం చంద్రప్రకాష్, బోధ హరి కిషన్ రెడ్డి, బోధ మహిపాల్, మహేశ్వరం దయానంద్ చారి, ఉప్పునూతల యాదగిరి, తిమ్మాపురం భాస్కర్, రచ్చ భాస్కర్ టి ధనుంజయ, ఈదులకంటి నరసింహా, అంబోజి శ్రీకాంత్ యాదవ్, జమాల్పూర్ ప్రశాంత్, లింగం రాజ్ కుమార్, కుడుముల కిషోర్, తుళ్ల ప్రవీణ్, పులియోజి విశ్వనాథ చారి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న అమరేందర్ రెడ్డి



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 06):శ్రీరామనవమి సందర్భంగా బాలాపూర్ వేణుగోపాల స్వామి దేవాలయం, బాలాపూర్ దేవతల గుట్ట హనుమాన్ దేవాలయంలో నిర్వహించిన శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవంలో టీపీసీసీ కార్యదర్శి, యేలిమేటి అమరేందర్ రెడ్డి పాల్గొని శ్రీ సీతారాముల కళ్యాణం తిలకించి, స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు సామారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కళ్లెం నిరంజన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రామస్వామి, ఆంజనేయులు, రాజేష్ ఠాకూర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రావిరాలలో సీతారాముల కళ్యాణోత్సవం

మహేశ్వరం,మేజర్‌న్యూస్(ఏప్రిల్6): సీతారాముల కళ్యాణ సందర్భంగా ఆదివారం తుక్కుగూడ మున్సిపాలిటీలోని రావిరాల ఓంకారేశ్వర స్వామి ఆలయం శ్రీ రామాంజనేయ భజన మండలి ఆలయం వీరాంజనేయ భజన మండలి వారు నిర్వహించిన సీతారాముల కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తుక్కుగూడ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ కాంటేకార్ మధుమోహన్, బీజేవైఎం రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు బోద యాదగిరి రెడ్డి, ఎరుకల శివకుమార్ గౌడ్, నిమ్మ రాజేశ్వర్ రెడ్డి బోధ భూపాల్ రెడ్డి, లింగం సురేష్, కోటగళ్ల రాజ్ కుమార్, ఆకుల శేఖర్, గోన మౌని బాలరాజు, సౌకుంట్ల నరసింహ, గోనమోని కుమార్ , సుఖ సుజీవన్, గోనమోని రాజు అందే మహేష్ గారు గోనమౌనీ రవి గారు తల్లారి ప్రభాకర్, కటికేపల్లి చేన్నయ్య భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్ని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## అన్నోజిగూడ ఆయ్యప్ప స్వామి ఆలయంలో కన్నుల పండువలా సీతారాముల కళ్యాణం



ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(ఏప్రిల్ 06) : పోచారం మున్సిపాలిటీ పరిధి అన్నోజిగూడలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శ్రీ రామ నవమి సందర్భంగా కళ్యాణ మహోత్సవం పచ్చటి పందిరిలో వేదపండితుల మంత్రోచ్చరణల మధ్య ఆదివారం ఘనంగా నిర్వహించారు. పోచారం మాజీ కౌన్సిలర్, గౌడ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బాలగోని వెంకటేష్ గౌడ్ నివాసం నుండి కుటుంబ సమేతంగా వాయిద్యాల మధ్య ఊరేగింపుగా సీతారాముల ప్రతిమలను కళ్యాణ వేదిక వద్దకు చేర్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గౌడ కల్లుగీత కార్మిక సంఘాల సమన్వయ కమిటీ చైర్మన్ బాలగోని బాలరాజ్ గౌడ్ కుటుంబ సమేతంగా పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం అన్నదాన





కార్యక్రమాన్ని బాలరాజ్ గౌడ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం సమన్వయ్ కీన్వనర్ అయిలి వెంకన్న గౌడ్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, కొంతం శంకర్ రెడ్డి, శ్రీకాంత్ గౌడ్, లక్ష్మణ్ గౌడ్, బాలగోని సుమన్ గౌడ్, తదితర నాయకులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బంజారాల అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులివ్వాలి

- గోర్ బంజార ప్రతి ఒక బిడ్డ భక్తి భవాన్ని కలిగి ఉండాలి ... - యాడీ బాపుగాట్ పవిత్ర క్షేత్రంగా విరజిల్లుతుంది.

- జాగో బంజార సమాజ్ వ్యవస్థాపకులు రమావత్ సురేందర్‌నాయక్ - పెద్దేముల్ మండలంలో ఘనంగా సీతారాముల కళ్యాణం




పెద్దేముల్ , మేజర్‌న్యూస్(ఎప్రిల్ 06): గోర్ బంజార ప్రతి బిడ్డ భక్తి భవాన్ని కలిగి ఉండాలని ... బంజారాల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించాలని ... దేవాలయాల అభివృద్ధికి ప్రత్యేక ఎండోమెంటును ఏర్పాటు చేయాలని జాగో బంజార వ్యవస్థాపకులు రమావత్ సురేందర్‌నాయక్ అన్నారు.అదివారం పెద్దేముల్ మండలంలోని గాజీపూర్, పెద్దేముల్‌తండా, కందనెల్లితండా, తట్టెపల్లి, బండమీదిపల్లితో పాటు పలు గ్రామాలల్లో శ్రీ రామ నవమి పురస్కరించుకోని శీతారాముల కళ్యాణంను ఘనంగా నిర్వహించారు. భక్తులు ప్రత్యేక పూజలు అనంతరం వారికి తీర్థ ప్రసాదాలు అందచేశారు. అనంతరం పెద్దేముల్ మండల కందనెల్లితండా యాడీ బాపు గుట్టపై ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రమావత్ సురేందర్‌నాయక్ మాట్లాడుతూ శ్రీ రామ తత్వమే ప్రజలకు రక్షణగా నిలుస్తుందన్నారు.రామ తత్వం ప్రపంచానికి ఆదర్శం అన్నారు.బంజార జాతీ బిడ్డలను అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతోనే భారత్ బంజార ధర్మస్థాపన సభను నిర్వహించడం జరుగుతుందని రమావత్ సురేందర్‌నాయక్ తెలియచేశారు.రాబోవు రోజుల్లో యాడీ బాపుగాట్ పవిత్ర క్షేత్రంగా మారబోతుందన్నారు.గోర్ బంజార ప్రతి బిడ్డ భక్తి భవాన్ని కలిగి ఉండాలన్నదే తమ లక్ష్యం అన్నారు.బంజార జాతీ బిడ్డలు అదివాసీలు కాదని అధునిక వాసులన్నారు.,గోమాతను ప్రేమిస్తూ









పూజించాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఇందూరు జై రాంతండా, ఒంటి మామాడితండాతో పాటు పలు గ్రామాల భక్తులు పాల్గోన్నారు. అనంతరం భక్తులకు అన్నధాన కార్యక్రమం నిర్వహించారు.

# కరాటే ఆత్మ రక్షణకు ఎంతగానో ఉపయోగపడుతుంది

- జెకెఏ తెలంగాణ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్, మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు గుగులోత్ గోవింద్ నాయక్




ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(ఏప్రిల్ 06) : కరాటే ఆత్మ రక్షణతో పాటు ఆత్మ విశ్వాసం, శారీరక దృఢత్వం కల్పిస్తోందని జపాన్ కరాటే అసోసియేషన్ ఇండియా బోర్డ్ ఆఫ్ తెలంగాణ డైరెక్టర్, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు గుగులోత్ గోవింద్ నాయక్ సూచించారు. పోచారం మున్సిపాలిటీ నారపల్లి పరిధిలోని అంజని స్కూల్ ఆవరణలో ఆదివారం జపాన్ కరాటే అసోసియేషన్ ఇండియా షోటోఖాన్ కరాటే ఆధ్వర్యంలో నిర్వహించిన క్యూ లెవల్ రెడ్, ఎల్లో, ఆరెంజ్, గ్రీన్, బ్లూ, పర్పుల్ బెల్ట్‌లతో పాటు జపాన్ డిప్లమా క్యూ-1, కూ-2, క్యూ-3 టెస్ట్‌లలో కిహాన్, కాటా, గోహన్ కుమితే పోటీలను నిర్వహించారు. ఈ మేరకు ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులకు గోవింద్ నాయక్ చేతుల మీదుగా బెల్ట్‌లు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో జరుగుతన్న అరాచకాల నుండి తమను తాము రక్షంచుకోవడంతో పాటో ఇతరులను కాపాడడానికి కరాటే యుద్ధ విద్య ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం కరాటేనే పాఠ్యాంశాలలో చేర్చాలని డిమాండ్ చేశారు. విద్యార్థులు చెడు వెసనాల నుండి దూరంగా ఉంచడంతో పాటు క్రమశిక్షణ అలపర్చుకోవడానికి కరాటే ఎంతో దోహద పడుతుందని గుర్తు చేశారు. ప్రతి పాఠశాలలో




కరాటే నేర్చుకునే విధంగా ప్రతి తల్లిదండ్రి చొరవ తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసోసియేషన్ సభ్యులు సీనియర్ మాస్టర్స్ ఎన్.నాగరాజు, ఎం.సాయి కిరణ్, ఎస్.కిరణ్, జి.అక్షయ్ కుమార్, జి.నర్సింహా, ఎస్.ఆకాష్ కుమార్, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## మా పోరాటానికి గళం అందిన గొంతు

★ సుదర్శన్ రెడ్డికి హృదయపూర్వక కృతజ్ఞతలు

★ బోడుప్పల్ వక్ఫ్ బాధితుల జెఏసి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్(ఏప్రిల్ 06): బోడుప్పల్ వక్ఫ్ బోర్డు బాధితులు ఎన్నో ఏళ్లుగా అన్యాయానికి గురవుతూ, తమ హక్కుల కోసం పోరాటం చేస్తున్నారు. ఈ సంక్షోభ సమయంలో వారికి భరోసాగా నిలిచిన నాయకుడు ఏనుగు సుదర్శన్ రెడ్డి కి, బాధితుల జెఏసి ఆదివారం హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపింది.వక్ఫ్ బోర్డు అధికారాలను పరిమితం చేస్తూ, చారిత్రాత్మక బిల్లును పార్లమెంటులో ఆమోదింపజేసిన ఈ తరుణంలో..."ఇది మాకు ఒక కొత్త ఆశ. సంవత్సరాలుగా నలిగిపోయిన మా స్వరాన్ని, దేశ ప్రజల దృష్టికి తీసుకెళ్లిన నాయకుడికి మేము రుణపడి ఉంటాం," అని జెఏసి కో కన్వీనర్ గుమ్మడి జైపాల్ రెడ్డి అన్నారు.బిజెపి మేడ్చల్ నియోజకవర్గ అభ్యర్థిగా సుదర్శన్ రెడ్డి బాధితులకు అండగా నిలిచిన తీరు, వారి పోరాటానికి అర్థవంతమైన దిశను అందించిందని జెఏసి సభ్యులు తెలిపారు."ఇది ఓ చారిత్రాత్మక మలుపు. ఈ బిల్లు మా జీవితాల్లో వెలుగు తెచ్చే తొలికిరణం," అని వారు పేర్కొన్నారు.

## కుల్కచర్లలో ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 06): కుల్కచర్ల మండల కేంద్రంలోని బిజెపి మండల అధ్యక్షుడు గుడల వెంకటేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కరణం ప్రహ్లాద్ రావు పాల్గొని మాట్లాడుతూ...భారతీయ జనతా పార్టీ 1980 ఏప్రిల్ 06 తేదీన ఆవిర్భవించి నేటితో 45 సంవత్సరాలు పూర్తి చేసుకుందన్నారు. రానున్న రోజులలో బీజేపీ తెలంగాణలో కూడా అధికారంలోకి వస్తుందని, ప్రజలను బిఆర్ఎస్, కాంగ్రెస్ మాయ మాటలతో నమ్మించి మోసం చేశాయని, 10 సంవత్సరాలు పాలించిన బిఆర్ఎస్ తెలంగాణ ను అప్పుల కుప్పగా చేసిందన్నారు. ఇప్పుడు వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారెంటీల పేరుతో గెద్దె నెక్కి అమలు చేయడంలో అడ్రస్ లేకుండా పోయిందని, ఈ రెండు పార్టీలు ఉచిత పథకాల పేరుతో రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మారుస్తున్నాయన్నారు. తెలంగాణలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల లో బీజేపీ అధిక మొత్తంలో సిట్లను కైవసం చేసుకొని సత్తా చాటుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని బిజెపి నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సెంట్రల్ అడ్వైజరీ కమిటీ మెంబర్ ఘణపురం వెంకటయ్య గౌడ్, స్టేట్ కౌన్సిల్ మెంబర్ కాటన్ పల్లి అంజిలయ్య, మహిళ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సౌమ్య రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు గాదె మహిపాల్, బీజేపీ నాయకులు చంద్రలింగం, మోనాచారి, బిచ్చయ్య, భీమయ్య, కొండ ఆంజనేయులు, బీజేవైఎం పరిగి అసెంబ్లీ కన్వీనర్ గడుసు మహిపాల్, ఓబీసీ మోర్చా అధ్యక్షులు చలివేంద్రం మహేష్, గిరిజన మోర్చా అధ్యక్షులు మహేష్, పెర్మల వెంకటేష్, కాటన్ పల్లి ప్రవీణ్, పోమాల నరేష్, వర్వాల అంజిలయ్య, గాదె మల్లేష్, గోపాల్, ఘణపురం ఆంజనేయులు, కృష్ణయ్య, నర్సింలు, బైకాడి వెంకటేష్, దర్యా, శివ, శ్రీను, ధనుంజయ్, సంతోష్, మల్లేష్, పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్ తో బాలుడు మృతి

బొంరాస్‌పేట్, మేజర్‌న్యూస్ (ఎప్రిల్ 06): బొంరాస్ పేట్ విద్యుత్ షాక్ తో బాలుడు మృతి, బాలుడిని కాపాడే ప్రయత్నంలో వృద్ధురాలికి విద్యుత్ షాక్ తగిలి స్పృహ కోల్పోయి ఆసుపత్రికి తరలించిన ఘటన, బొంరాస్ పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. స్థానిక ఎస్సై అబ్దుల్ రావు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని ఎనకేపల్లి గ్రామనికి పెద్ద కురువ బసంతప్ప చిన్న కుమారుడు మనితేజ్ వయసు 9 సంవత్సరాలు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల పక్కనే ఉన్న నీటి సంపు దగ్గరకి తన నాన్నమ్మతో కలిసి ఎద్దులు నీళ్లు తాగించడానికి వెళ్లి నీళ్లు తాగుతున్న సమయంలో, భారీగా ఈదురు గాలులు వీచి నీటి సంపు పక్కన ఉన్న చెట్టు కూకట్వేర్లతో సహా విరిగి పక్కనే ఉన్న విద్యుత్ తీగలపై పడడంతో విద్యుత్తు తీగ తెగిపడి బాలుడిపై పడడంతో ఇట్టి ఘటనలో బాబు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. బాలుని నానమ్మ గౌరమ్మ బాలుడిని కాపాడే ప్రయత్నంలో ఆమెకు సైతం విద్యుత్తు షాకు తగలడంతో హుటాహుటిన కొడంగల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించి ఇంటికి పంపించినట్లు స్థానిక ఎస్సై తెలియజేశారు. బాలుడి తండ్రి ఫిర్యాదు మేరకు విచారణ చేసి తగు చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.

# మహనీయుని జయంతి సందర్భంగా ఎస్సీ వర్గీకరణ ఉద్యమకారులకు సన్మాన కార్యక్రమం

## డాక్టర్ బాబు జగ్జీవన్ సంఘం ఆధ్వర్యంలో సత్కారం



బాలాపూర్ మేజర్ న్యూస్( ఏప్రిల్ 06): డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి పురస్కరించుకొని ఎస్సీ వర్గీకరణ సాకారమైన మాదిగ రిజర్వేషన్ పోరాటం సమితి తొలి దశ ఉద్యమకారులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. బాలాపూర్ డాక్టర్ బాబు జగ్జీవన్ సంఘం ఆధ్వర్యంలో బాలాపూర్ గ్రామంలో అంబేద్కర్ స్టాచ్ స్వాతంత్ర సమరయోధుల భారత మాజీ స్వర్గీయ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతిని పురస్కరించుకొని ఎస్సీ వర్గీకరణ సహకారమైన వేల మాదిగ రిజర్వేషన్ పోరాటం సమితి తొలి దశ ఉద్యమకారులకు ఘన సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అప్పట్లో భరత్ భూషణ్, ఐ ఆర్ టి సి రిటైర్డ్ ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు రాగడి సత్యం మాదిగ, మద్దిలేటి మాదిగ పలువురు తో ఉద్యమకారులకు దాదాపు 22 మందికి ఘనంగా శాలువాతో సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ... బాబు జగ్జీవన్ రావ్ జయంతి సందర్భంగా ఎస్సీ వర్గీకరణ తొలి దశ ఉద్యమకారులకు సన్మానించడం చాలా ఆనందంగా ఉందని కొనియాడారు. మాదిగలందరూ ఒకే మాట ఒకే బాట నడవడిక సాగించినట్లయితే అగ్రవర్ణాలు అంతమైపోతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు శంకర్రావు మాదిగ నరసింహ మాదిగ, కొప్పుల రాజు మాదిగ, ఎర్ర జగన్ మాదిగ, బాలనింగన్ జంగయ్య మాదిగ, ఎర్ర అశోక్ కుమార్ మాదిగ, బైండ్ల సురేష్ మాదిగ ,తిమ్మిని గిరీష్ మాదిగ ,వీరుడి శ్రీరాములు మాదిగ, గడ్డం రవి మాదిగ, మహేందర్ మాదిగ, చంద్రశేఖర్ మాదిగ, ఎర్ర శ్రీరాములు మాదిగ, తిమ్మిని రాజ్ కుమార్ మాదిగ, ఎర్ర మహేందర్ మాదిగ, పగడాల ఉమేష్ మా, జొన్నాడ శ్యామ్ రావు మాదిగ, మొద్దు దాస్ మాదిగ, ఇబ్రహీం యాదగిరి మాదిగ, మారుతి నర్సింగ్ రావు మాదిగ, బుర్ర రామదాసు మాదిగ, జొన్నాడ రాకేష్ మాదిగ, గురువని నర్సింగ్ మాదిగ, కాపాటి అంజయ్య మాదిగ, జీవన్ మాదిగ, కొప్పుల అశోక్ మాదిగ, దోమలపల్లి జగన్ మాదిగ, బైగల నర్సింగ్ మాదిగ, పాల్గొన్నారు.

# సబ్బండ వర్గాల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్ రామ్

## ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 06):దేశంలో అన్నగారిన వర్గాల కోసం, అర్థ శతాబ్ద కాలం సబ్బండ వర్గాల అభివృద్ధికి ఎనలేని కృషిచేసిన సమతావాది డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని జల్ పల్లి ఎమ్మార్పీఎస్ నాయకులు అన్నారు. జల్ పల్లి మున్సిపాలిటీ, జల్ పల్లి గ్రామంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జల్ పల్లి మున్సిపల్ కమిషనర్ వెంకట్రామ్, జల్ పల్లి కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ షేక్ జహంగీర్, మాజీ కౌన్సిలర్లు కే లక్ష్మీనారాయణ, బుడుమల యాదగిరి, ఎమ్మార్పీఎస్ నాయకులు, అధికారులు జల్ పల్లిలోని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ. బాబు జగ్జీవన్ రామ్ జీవితమంతా దేశ సేవకు అంకితం చేసి, నవ భారత నిర్మాణంలో అర్ధ శతాబ్దపు దళితుల అభ్యున్నతికి కృషి చేశారని కొనియాడారు. అటువంటి మహనుభావుని జయంతి వేడుకలు జరుపుకోవడం గర్వకారణం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు దొబ్బల నరసింహ, రామారావు, యాదగిరి, దానయ్య, శివకుమార్, దేవేందర్, వై జంగయ్య, మహేందర్, రాజు, వై మహేందర్, శ్రీనాథ్, బిజెపి నాయకులు గౌర మురళి, కుమార్, నవాజ్, మసూద్, రమేష్, గణేష్, చంద్రయ్య, యాదగిరి, మున్సిపల్ అధికారులు రతన్, సురేందర్ కుమార్, మున్సిపల్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# గండిపేట్ మండల పరిధిలో కన్నుల పండుగగా శ్రీరామ నవమి వేడుకలు

గండిపేట్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 06): గండిపేట్ మండల పరిధిలో శ్రీరామ నవమి వేడుకలను కన్నుల పండుగగా నిర్వహించారు. మండల పరిధిలోని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్, నార్సింగి మున్సిపాలిటీ పరిధిలలో వేడుకలు నిర్వహించుకున్నారు. ఈ మేరకు ఆయా ప్రాంతాల్లో భక్తులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా నిర్వాహకులు చర్యలు తీసుకున్నారు. అన్నదాన కార్యక్రమాలను చేపట్టడంతో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.



శ్రీ రామ నవమి ఉత్సవాలను పురస్కరించుకొని నార్సింగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ తలారి ప్రేమ్ కుమార్, మాజీ ఎంపీటీసీ భోగాల శ్రీనివాస్, వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా మేడ సుధాకర్‌లు పాల్గొని రాముల వారిని దర్శించుకున్నారు. అనంతరం ప్రత్యేక పూజలు చేశారు.



శ్రీ రామ నవమి వేడుకలను పుర స్కరించుకొని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని కాళికానగర్ హనుమాన్ దేవాలయం ఆవరణలో బొర్ర జ్ఞాన్ అభిలాష్, దొంతామనీ ప్రవీణ్ ముదిరాజ్‌ల ఆధ్వర్యంలో సీతారాముల కళ్యాణ కన్నుల పండుగగా నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గంగని హరికృష్ణ, బీజేఎంసీ గోపాల్ ముదిరాజ్, భాస్కర్, పాండు, సంపత్‌గౌడ్, పాండు తదితరులు పాల్గొన్నారు.



శ్రీ రామ నవమి వేడుకలను పురస్కరించుకొని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని హిమాయత్ సాగర్ గ్రామంలో మాజీ సర్పంచ్ ఆంజనేయులు ఆధ్వర్యంలో నిర్వహించిన రాముల కళ్యాణ వేడుకల్లో బీజేఎంసీ కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు అంకం శ్రీనివాస్ నేత, మాజీ కార్పోరేటర్ ముద్దం రాము, రాపోలు అశోక్, గాజుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.



నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని హనుమాన్ దేవాలయంలో సీతారాముల కళ్యాణం వైభవంగా జరిగింది. భిక్షపతి పద్మ ఆధ్వర్యంలో సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. ఈ పూజలో మాజీ కౌన్సిలర్ ఉషారాణి, మాజీ సర్పంచ్ ప్రసన్న అశోక్ యాదవ్‌లు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ప్రజలు సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలతో చూడాలని స్వామివారిని వేడుకున్నారు. నార్సింగి గ్రామంతో పాటు స్థానిక ప్రాంతాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. పూజ అనంతరం భక్తులకు స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

# సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు తెలపాలి

## -స్కూల్ డైరెక్టర్లు నల్లా నాయుడు, స్వరూపరెడ్డి



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 6)ః మన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు తెలపాల్సిన బాధ్యత మనందరిపై ఉందని సత్యసాయి స్కూల్ డైరెక్టర్లు నల్లా నాయుడు, స్వరూప్‌రెడ్డి అన్నారు. శ్రీరామనవమి పురస్కరించుకుని చేవెళ్ల సత్యసాయి పాఠశాలలో శ్రీరామనవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... విద్యార్థులకు మన పండుగల విశిష్టతను తెల్పేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఉపయోగపడు తాయన్నారు. శ్రీరాముని గొప్పతనాన్ని విద్యార్థులకు వివరించారు. రామునిలాగా ప్రతి ఒక్కరు ఉండాలని సూచించారు. రామలక్ష్మణులుగా అన్నదమ్ముళ్లు ఉండాలని, ప్రతి విద్యార్థి రామాయణం చదవాలని సూచించారు.అనంతరం సీతారాముల కళ్యాణం జరిపించారు. సీతారాముల వేషాధారణలతో పలు సంస్కృతిక కార్యక్రమాలతో ఆకట్టుకున్నారు. ఈకార్యక్రమంలో డైరెక్టర్ నాగరాజు, ప్రిన్సిపాల్ అరుణ్‌మొన్నా, స్నేహ, ఉపాధ్యాయులు ఉన్నారు.

# శ్రీరామచంద్రుని ఆశీస్సులు అందరిపై ఉండాలి

## ★గుర్రంగూడ 7వ డివిజన్ మాజీ కార్పొరేటర్ గడ్డం లక్ష్మారెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్( ఏప్రిల్ 06):సకల గుణా భిరాముడు పితృవాక్య పరిపాలకుడు ఆ శ్రీరామచంద్రుని ఆశీస్సులు అందరిపై ఉండాలని మాజీ కార్పొరేటర్ గడ్డం లక్ష్మారెడ్డి కోరారు. బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గుర్రం గూడ ఏడవ డివిజన్ పలు కాలనీలో శ్రీరామ నవమి పురస్కరించుకొని సీతారాముల కళ్యాణం మహోత్సవాలలో మాజీ కార్పొరేటర్ గడ్డం లక్ష్మారెడ్డి పాల్గొని ఆ శ్రీరామచంద్రుని ఆశీస్సులు పొందారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... మనందరికీ ఆదర్శప్రాయుడు ఆ శ్రీరామచంద్రుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటూ,శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలియజేశారు. రాముని విలువలే నేటి కాలంలో మనకు అత్యవసరం, ఆయన బాటలో నడవడం సత్యాన్ని ఆచరించడం ధర్మానికి కాపాడడం నీతి నిజాయితీలతో జీవించడం అందరి పట్ల కరుణ చూపించడం ఆ శ్రీరామచంద్రునికి చాటిలేరు అందుకే ఆ దేవదేవ కృప అందరిపై ఉండాలని గడ్డం లక్ష్మారెడ్డి కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ దడిగ శంకర్, గుర్రంగూడ గ్రామస్తులు పెద్దలు కాలనీవాసులు మహిళలు భక్తులు మిత్రులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# సీతారాముల కళ్యాణం చూద్దాం రారండి

## -స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించిన మాజీ సర్పంచ్....



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 6)ః చేవెళ్ల మండల పరిధిలోని పామెన గ్రామంలో ఆదివారం శ్రీరామనవమి వేడుకలు మాజీ సర్పంచ్ దవల్‌గారి గోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గోపాల్‌రెడ్డి దంపతులు స్వామివారికి పట్టువస్త్రాలు, తలంబ్రాలు సమర్పించి వేదమంతోచ్ఛరణలతో సీతారాముల కళ్యాణం కన్నుల పండువగా జరిపించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... కోరిన వారి కోరికలు తీర్చే కోదండరాముడి కళ్యాణాన్ని లోకకళ్యాణంగా జరుపుకుంటామని,భక్తిశ్రద్ధలతో సీతారాముల కళ్యాణాన్ని చూసి తరించాలన్నారు. పండుగలు కులమతాలకతీతంగా అందరూ సంతోషంగా జరుపుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, భక్తులు పాల్గొన్నారు.



# ఆర్థిక ఇబ్బందులతో రైతు ఆత్మహత్య



శంకర్పల్లి మేజర్ న్యూస్ (ఏప్రిల్ 6) ఆర్థిక ఇబ్బందులతో ఓ రైతు ఆత్మహత్య చేసుకున్న సంఘటన శంకరపల్లి మున్సిపల్ పరిధిలోని చిన్న శంకర్పల్లి లో చోటుచేసుకుంది. శంకర్పల్లి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం చిన్న శంకర్పల్లి కి చెందిన బద్దం హనుమంత్ రెడ్డి(48), గత కొన్ని రోజులుగా ఆర్థిక ఇబ్బందులతో కుటుంబ సభ్యులతో గొడవ పడుతున్నాడు. అదే మాదిరిగా ఈనెల 4 వ తేదీన తన భార్య మరియు కొడుకులతో గొడవపడి ఇంటి నుండి వెళ్లిపోయాడు. ఆరోజు ఇంటికి హనుమంత్ రెడ్డి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు శంకరపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తుండగా, ఆదివారం రోజున హనుమంత్ రెడ్డి సొంత పొలంలో మృతి చెంది ఉన్నాడని, స్థానికుల సమాచారం మేరకు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. మృతుడు కుటుంబ సభ్యుల గొడవ కారణంగా పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు వెంటనే మృతదేహాన్ని చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు శంకరపల్లి సిఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. పోస్టుమార్టం తర్వాతే నివేదిక

# రమణీయం... కమనీయం... రాములోరి కళ్యాణం

★ వాడ వాడల శ్రీరామ నవమి వేడుకలు



కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 06)ః కుల్కచర్ల మండల వ్యాప్తంగా సీతారాముల కళ్యాణ మహోత్సవ వేడుకలను ఆదివారం భక్తులు ఎంతో వైభవంగా నిర్వహించారు. శ్రీరామ నవమి వేడుకలు పుష్కరించుకుని గ్రామాలలో వేద మంత్రోచ్ఛరణల మధ్య కనుల పండుగగా రాములోరి కళ్యాణం జరిపారు. ఒక్కరోజు ముందుగానే ఆలయాలను విద్యుత్ కాంతులతో ముస్తాబు చేసిన ఆలయ కమిటీ సభ్యులు సీతారాముల కల్యాణానికి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ప్రతి గ్రామంలో వేదమంత్రాలు ముత్యాల తలంబ్రాలతో సీతారాముల కల్యాణాన్ని ఎంతో కమనీయంగా నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాల్లో కుల్కచర్ల, కామునిపల్లి, పాంబండ, పిరంపల్లి తదితర గ్రామాలలో రాములోరి



కళ్యాణాన్ని ఎంతో అంగరంగ వైభవంగా జరిపారు. వేడుకలను తిలకించేందుకు భక్తులు తండోపతండాలుగా తరలివచ్చారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# అద్భుతం.. అద్వితీయంగా సీతారాముల కళ్యాణం







కోటపల్లి మేజర్ న్యూస్ (ఏప్రిల్ 06)ః శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం కోటపల్లి సమీపంలోని బుగ్గాపూర్ డిఎంఆర్ ఫంక్షన్ హాల్లో, మండలంలోని లింగంపల్లి, ఓగులాపూర్, బార్వాద్ తదితర గ్రామాలలో సీతారాముల కళ్యాణం ఘనంగా నిర్వహించారు. సీతారాముల కల్యాణ మండపాన్ని స్వాగత తోరణాలను విద్యుత్ దీపాలతో అలంకరించారు. సీతారాముల కల్యాణం కోసం ఉత్సవ విగ్రహాలను ఊరేగింపుగా ఆలయాలకు తీసుకువచ్చారు. మధ్యాహ్నం 11 గంటల ప్రాంతంలో భాజాభజంత్రీలు, వేదమంత్రోచ్ఛరణాల మధ్య ముత్యాల తలంబ్రాలతో సీతారాముల కల్యాణం జరిగింది. ఈ సీతారాముల కల్యాణాన్ని చూసేందుకు భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. శ్రీరాముని నామస్మరణలతో ఆటపాటలతో మారు మోగిపోయింది. సీతారాముల కళ్యాణ అనంతరం భక్తులు దర్శించుకుని పూజలు నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో రవి గౌడ్ దంపతులు, మాజీ మత్స్య శాఖ అధ్యక్షులు బందెయ్య దంపతులు, ఓగులాపూర్ మాజీ సర్పంచ్ శోభారాణి రాములు, కొత్తపల్లి మాజీ ఎంపీటీసీ అంబిక రాజు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణం

★ భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు

★ ప్రత్యేక పూజలు చేసిన ఎంపీ ఈటల, తోటకూర వజ్రేష్ యాదవ్





శామీర్ పేట, మేజర్ న్యూస్ (ఏప్రిల్,06):శ్రీరామ నవమిని పురస్కరించుకుని తూముకుంట మున్సిపాలిటీ పరిధిలో ఆదివారం శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ మహోత్సవానికి భక్తులు భారీ సంఖ్యలో హాజరై, ఆలయ ప్రాంగణాన్ని కిటకిటలాడించారు.ఈ కార్యక్రమంలో మల్కాజ్గిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్, మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్, ఏఎంసీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్ లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ, ఇలాంటి పవిత్రమైన కార్యక్రమాల్లో పాల్గొనడం మనసుకు ఎంతో శాంతిని కలిగిస్తుంది. శ్రీరాముల కళ్యాణం అనేది భక్తి, నమ్మకం, ధర్మం ప్రతీక. ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని, అభివృద్ధి చెందాలని దేవుని ప్రార్థిస్తున్నా అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్టీఏ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి, మాజీ ఎంపీపీ బి. చంద్రశేఖర్ యాదవ్, నాయకులు టీఆర్ రవీందర్ గౌడ్, గ్రామస్థులు, భక్తులు పాల్గొన్నారు.

# నేత్ర పర్వం...

## రాములోరి కళ్యాణం





కీసర, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 06)ః శ్రీరామనవమి పర్వదినాన్ని కీసర ఉమ్మడి మండలంలో కీసర గుట్ట శ్రీ రామ లింగేశ్వర స్వామి దేవాలయంలో, కీసర శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయం, చీర్యాల రామాలయం, భోగారం, నాగారం మున్సిపల్, దమ్మాయిగూడ మున్సిపల్ వివిధ గ్రామాలలో ఆదివారం ఘనంగా భక్తులు నిర్వహించారు.దేవాలయాలు, కమ్యూనిటీ హాళ్లు, ప్రధాన కేంద్రాల్లో సీతారాముల వారి కళ్యాణోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు.సీతా రాములవారి కళ్యాణాన్ని తిలకించేందుకు పరిసర ప్రాంతాల్లోని భక్తులు పెత్తన ఎత్తున హాజరయ్యారు. ప్రజాప్రతినిధులు, ప్రముఖులు హాజరై స్వామివార్లకు పట్టు వస్త్రాలు, తలంబ్రాలను సమర్పించారు.



## కాంగ్రెస్ ప్రభుత్వం సాధ్యం కాని పథకాలు ప్రకటించి మోసం చేస్తుంది.

– బీజేపీ పార్టీతోనే దేశ అభివృద్ధి సాధ్యం – జిల్లా కార్యవర్గ సభ్యుడు సంధీఫ్‌కుమార్



పెద్దేముల్ , మేజర్‌న్యూస్(ఎప్రిల్ 06): కాంగ్రెస్ ప్రభుత్వం సాధ్యం కాని పథకాలను ప్రకటించి ప్రజలను మోసం చేస్తుందని భారతీయ జనతా పార్టీ వికారాబాద్ జిల్లా కార్యవర్గ సభ్యుడు సంధీఫ్‌ఖుమార్ అన్నారు.అదివారం పెద్దేముల్ మండల కేంద్రంలోని స్వామి వివేకానంద స్టాచ్ వద్ద బీజేపీ పార్టీ మండల అధ్యక్షుడు వీరేశం అధ్యక్షతన బీజేపీ పార్టీ 46వ అవిర్భావ దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నరసింహ, సాయి, వెంకట్, రాంరెడ్డి, రవి, శివరాజ్, శ్రీనివాస్, ఆశోక్ , ప్రవీన్, రాములు, గోపాల్,శ్రీనివాస్ చారీతో పాటు తదితరులు పాల్గోన్నారు. అనంతరం ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మోసపురిత హమిలతో ప్రజలను నిలుపు దోపిడి చేస్తుందన్నారు.రానున్న స్థానిక ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ గెలపు దిశగా ముందుకు దూసురెళుతుందని ధీమా వ్యక్తం చేశారు.

## జుంటుపల్లిలో అంగరంగ వైభవంగా శ్రీసీతారాముల కల్యాణం







యాలాల మేజర్ న్యూస్ (ఏప్రిల్ 06)ః మండలం భక్తుల హర్షధ్వానాల నడుమ.. పండితుల వేద మంత్రోచ్ఛారణలు..మంగళ వాద్యాల ప్రతిధ్వనుల మధ్య జుంటుపల్లిలోని నూతన కళ్యాణ మండపంలో శ్రీసీతారాముల కల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. మండపంలో .. శ్రీరామ.. జయ రామ.. జయ జయ రామ..' అని భక్తుల హర్షధ్వానాల నడుమ.. పండితుల వేద మంత్రోచ్ఛారణలు.. మంగళ వాద్యాల ప్రతిధ్వనుల మధ్య జుంటుపల్లిలోని శ్రీసీతారాముల కల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది.ఆలయ అర్చకులు వరదరాజ్ జోషి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. మంగళశాసనాలు పఠించారు.గర్భగుడిలోని మూలమూర్తులకు ప్రత్యేక పూజలు చేపట్టారు.భక్తుల కోలాహలం, మంగళవాద్యాలు,కోలాట నృత్యాల నడుమ ఉత్సవమూర్తులను ఊరేగింపుగా కళ్యాణమండపనికి తీసుకువచ్చారు.కల్యాణ పీఠంపై ఉత్సవమూర్తులను ఉంచి రామయ్య గుణగణాలు,సీతమ్మ అణకువ,అంద చందాలను వర్ణించారు.భక్త రామదాసు సీతారాముల కోసం చేయించిన ఆభరణాలు, ఆలయ క్షేత్ర ప్రాశస్త్యం, కల్యాణ మహోత్సవ విశిష్టతను భక్తులకు వివరించారు.అభిజిత్ ముహూర్తాన అర్చకులు సీతారాముల శిరస్సులపై జీలకర్ర బెల్లం ఉంచారు.సీతమ్మకు మాంగళ్యధారణ చేశారు.సీతారాములను వధూవరులుగా చూసి భక్తులు తరించారు.సీతా రామచంద్రులకు శ్యాంసుందర్ రావు దంపతులు తరఫున పట్టువస్త్రాలు,ముత్యాల తలంబ్రాలు సమర్పించారు.

శామీర్‌పేటలో ఉత్సాహభరితంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

★ జెండా ఆవిష్కరణలో బుద్ధి శ్రీనివాస్

శామీర్‌పేట, మేజర్ న్యూస్(ఏప్రిల్ 06)ః బీజేపీ ఆవిర్భావ దినోత్సవాన్ని శామీర్‌పేట మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం ఉత్సాహభరితంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మేడ్చల్ జిల్లా రూరల్ బీజేపీ అధ్యక్షుడు బుద్ధి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై జెండా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "బీజేపీ ఆశయాలను ప్రజల్లోకి మరింత విస్తృతంగా చేర్చేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలి," అని పిలుపునిచ్చారు. పార్టీ అభివృద్ధికి అందరూ ఏకతాటిపై పనిచేయాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో శామీర్‌పేట్ మండల బీజేపీ అధ్యక్షుడు కొరివి కృష్ణ, మాజీ అధ్యక్షుడు యాదగిరి, మాజీ సర్పంచ్ వెంకటేష్, ఆల రాజిరెడ్డి, నరేందర్ రెడ్డి, మామిండ్ల అశోక్, బూత్

## మజ్జిగ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**చల్లని మజ్జిగ కేంద్రాన్ని ప్రారంభించి ఎంతోమంది ప్రజల దహాన్ని తీరుస్తున్న కందకట్ల సిద్దురెడ్డి**



శంషాబాద్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 06) : వేసవి ఎండలకు ఎంతో మంది ప్రజలు ప్రయాణికుల వాహనదారుల దాహానికి ఇబ్బంది పడుతూ ఉంటారు కానీ ఏకంగా ఓ వ్యక్తి మానవత్వం చాటుకుంటూ ప్రజల కోసం ఏకంగా చల్లని మజ్జికని అందిస్తున్న ప్రముఖ వ్యాపారవేత్త సామాజికవేత్త కంద కట్ల సిద్దు రెడ్డి ఆయన శ్రీరామ నవమి ఆదివారం నాడు ఉదయం రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మున్సిపల్ పరిధిలో జాతీయ రహదారి ఫ్లైఓవర్ కింద వాహనదారులు ప్రజలు కూలీలు ప్రతి ఒక్కరి దాహం తీర్చడానికి చక్కటి చల్లని మజ్జిగను ఏర్పాటు చేసి ఆదివారం నాడు ప్రారంభించారు. చాలా మంది ప్రజలు ప్రతి సంవత్సరం సిద్దు రెడ్డి చల్లని మజ్జిగ ప్రారంభిస్తారని ఎదురు చూస్తూ ఉంటారు వారి ఎదురు చూపులకు పడకుండానే ఆదివారం నాడు ప్రారంభించారు. ఎంతో మంది ఎంతో ఉన్నా కానీ ఒకరు ఇలాంటి సాహసం చేయరు. అను సిద్దు రెడ్డి మాత్రం ప్రతి సంవత్సరం ఎవరు చెప్పినా చెప్పకపోయినా తన పని తాను మాత్రం చేసుకుంటూ వెళ్తారు. తన ప్రజల్లో ప్రజల మనసులో నిలిచిపోయిన వ్యక్తి సిద్దు రెడ్డి చేస్తున్న మంచి పనికి ప్రతి ఒక్కరు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. మంచి కార్యక్రమాలు మరెన్నో చేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# శంషాబాద్ వ్యాప్తంగా కళ్యాణం కమనీయం

**- అమ్మపల్లి సీతా రామచంద్ర స్వామి ఆలయంలో ఘనంగా కళ్యాణోత్సవం**

**- పట్టువస్త్రా లు,ముత్యాల తలంబ్రాలు సమర్పించిన భక్తులు ఎమ్మెల్యే టీ.ప్రకాష్ గౌడ్**





శంషాబాద్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 17) : శంషాబాద్ మండల, మున్సిపల్ వ్యాప్తంగా శ్రీరామ నవమి సందర్భంగా ఊరూవాడ ఘనంగా సీతారాముల కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. మండల పరిధిలోని చిన్న గోల్కొండ, రషీద్ గూడ, సర్కుడ, అమ్మపల్లి తదితర గ్రామాల్లో శ్రీరామ నవమి వేడుకలు ఘనంగా సన్మానించారు. అమ్మపల్లి దేవాలయంలో శ్రీరామ నామస్మరణతో మార్మోగాయిసీతారామ కళ్యాణోత్సవానికి పట్టువస్రా లు, ముత్యాల తలంబ్రాలను రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టీ. ప్రకాష్ గౌడ్ సమర్పించారు. కల్యాణాన్ని తిలకించేందుకు శంషాబాద్ పరిసరాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. కల్యాణ బ్రహ్మో త్సవాల సందర్భంగా తెల్లవారు జామునే ఆలయ ద్వారాలను తెరిచి అర్చకులు.. రామయ్యకు సుప్రభాత సేవ జరిపారు. అనంతరం తిరువారాధన, ఆరగింపు,మంగళ శాసనం, అభిషేకం ఆ తర్వాత ధ్రువమూర్తులకు కల్యాణం నిర్వహించారు. తర్వాత కల్యాణ మూర్తు లను పల్లకీలో ఉంచి మంగళవాయిద్యాల మధ్య దేవాలయం లోని కల్యాణ మండపానికి వేంచేపు చేశారు. సింహాసనంపై సీతారామ చంద్ర స్వాములను ఆసీనులను చేశారు.ఆభరణాలను రామయ్యకు, సీతమ్మకు, లక్ష్మణ స్వామికి ధరింపజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ.. ఆ శ్రీరాముడు ప్రజలకు సుఖశాంతులు కలిగించాలని అన్నారు. మండల పరిధిలోని రషీద్ గూడ పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, శంషాబాద్ మండల జడ్పీటీసీ నీరటి తన్వి రాజ్ ముదిరాజ్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డిసిసిబి డైరెక్టర్ బి సతీష్, ఎంపీటీసీ గౌతమి అశోక్, సర్కుడ మాజీ సర్పంచ్ సునగంటి సిద్ధులు, శంషాబాద్ మున్సిపల్ చైర్మన్ కొలను సుష్మ మహేందర్ రెడ్డి, పాక్స్ డైరెక్టర్ శివాజీ, స్థానిక నాయకులు ఎన్ శేఖర్ ముదిరాజ్, గుండాల విశ్వనాథం,సందనవెల్లి శ్రీనివాస్, ఎన్ జంగయ్య, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బుక్క వేణుగోపాల్, రాజేందర్ కంటెస్టింగ్ అభ్యర్థి తోకల శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ ప్రవీణ్, నాన్న వాళ్ళ కుమార్, మున్సిపల్ అధ్యక్షుడు దేవేందర్, జిల్లా ఉపాధ్యక్షుడు బాతుకు శీను, బీజేపీ సీనియర్ నాయకులు ఎస్ ఎస్ రవి, నిఖిల్ భక్తులు ప్రజలు దితరులు పాల్గొన్నారు.

## బుద్వేల్ శివంజనేయ స్వామి దేవాలయంలో ఘనంగా సీతారాముల కళ్యాణం



రాజేంద్రనగర్ (మేజర్ న్యూస్ )రాజేంద్రనగర్ సర్కిల్ బుద్వేల్ శివంజనేయ స్వామి దేవాలయంలో సీతారాముల కళ్యాణం ఘనంగా నిర్వహించారు గ్రామంలోని ప్రజలు అంత సీతారాముల కళ్యాణం లో పాలుగొని వాడిబియ్యం సమర్పించి తీర్థ ప్రసాదాలు స్వీకరించరు భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా దేవాలయ కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేశారు.

## అత్తపూర్ లో ఘనంగా సీతారాముల కళ్యాణం



రాజేంద్రనగర్ (మేజర్ న్యూస్ )రాజేంద్రనగర్ సర్కిల్ అత్తపూర్ శ్రీ రామచంద్ర భక్త సమాజం ఆధ్వర్యంలో సీతారామూల వారి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు ఈ కళ్యాణంలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ బిఆర్ ఎస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జ్ పట్లోల కార్తీక్ రెడ్డి డి సి పి చింతమనేని శ్రీనివాస్ స్వామి వారిని దర్శించుకున్నారు ఈ సందర్బంగా దేవాలయ కమిటీ సభ్యులు భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు కార్యక్రమం లో పెద్ద ఎత్తున భక్తులు పాలుగొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు

**మున్సిపల్ కార్యాలయంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు**

జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 06):జల్ పల్లి మున్సిపల్ కార్యాలయంలో బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి మున్సిపల్ కమిషనర్ వెంకట్రామ్ పూలమాలవేసి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సీతారాముల ఆశీస్సులు అందరిపై ఉండాలి

**కాంగ్రెస్ మాజీ మండల అధ్యాక్షులు గుజ్జుల మహేష్**



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 06) : సీతారాముని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని తలకొండపల్లి మండల కాంగ్రెస్ మాజీ అధ్యాక్షులు గుజ్జుల మహేష్ అన్నారు. మండల పరిదిలోని చీపునుంతల గ్రామంలో సీతారాముల కళ్యాణం కన్నుల పండుగగా నిర్వహించారు. స్వామి వారి కళ్యాణంలో తలకొండపల్లి మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు గుజ్జుల మహేష్ పాల్గోని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటి సభ్యులు మహేష్‌ను శలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సీనియర్ నాయకులు వెంకట్రాజు రెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు చెన్నకేశవులు, మాజీ సర్పంచ్ బండి రఘుపతి, నరోత్తమ్ రెడ్డి, దేవేందర్ యాదవ్, మాజీ వార్డ్ సభ్యులు శ్రీశైలం గౌడ్, జంగయ్య, బాలకుమార్ గౌడ్, మల్లేష్ గౌడ్, కుర్మయ్య, గిరి, శ్రీరాములు, నవీన్, సాయినాథ్, గ్రామ ప్రజలు, భక్తులు, పాల్గొన్నారు.

**ఘనంగా మండల కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అధ్యక్షులు ఆరిఫ్ జన్మదిన వేడుకలు**



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 06) : మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద మండల కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అధ్యక్షులు ఆరిఫ్ జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ఆమనగల్ మార్కెట్ కమిటీ చైర్మన్ యాట గీత నరసింహ ముఖ్య అతిథులుగా పాల్గొని శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానుల సమక్ష్యంలో ఆరీఫ్ కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు, పేదలకు పండ్లు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకూరు ప్రభాకర్ రెడ్డి, డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అజీమ్, డిసిసి కార్యదర్శి రవీందర్ యాదవ్, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి డిగ్రీ కృష్ణ, యూత్ కాంగ్రెస్ తాలూకా జర్నల్ సెక్రెటరీ కాటిక నరేష్ ముదిరాజ్, టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రమేష్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు చెన్నకేశవులు, మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జనార్దన్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్, ప్రవీణ్ రెడ్డి, బాలరాజ్, మైసయ్య, జంగయ్య, పాల్గొన్నారు.

**ఘనంగా భారతీయ జనతా పార్టీ 46వ ఆవిర్బావ దినోత్సవ వేడుకలు**



తుర్కయంజాల్ మేజర్ న్యూస్,( ఏప్రిల్ 06) : భారతీయ జనతా పార్టీ 46వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆదివారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ బీజేపీ శాఖ అధ్యక్షులు ఎలిమినేటి నరసింహ రెడ్డి ఆధ్వర్యంలో మునుగనూర్ తొర్రూర్, ఉమరా?న్ గూడ , కోహెడ, కమ్మగూడా, రాగన్నగూడ, మన్నెగూడ, తుర్కాయంజాల్, ఇంజాపూర్ గ్రామాల్లో జెండా ఆవిష్కరణ కార్యక్రమమును ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిజెపి క్రమశిక్షణ సంఘం సభ్యులు బోసుపల్లి ప్రతాప్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ప్రధాన మంత్రి హోదాను కైవసం చేసుకున్న విధంగానే రాష్ట్రంలో కూడ బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు చేసే దిశగా ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం బిజెపి అభ్యర్థి నోముల దయానంద్ గౌడ్, సహకార బ్యాంకు వైస్ చైర్మన్ కొత్త రామ్ రెడ్డి, రాష్ట్ర ఎస్సీ మోర్చా కోశాధికారి బాచిగాళ్ళ రమేష్, బిజెపి మాజీ అధ్యక్షుడు తుళ్ళ నరసింహ గౌడ్, మాజీ కౌన్సిలర్ కరాడి శ్రీలత అనిల్, కందాల బల్దేవ్ రెడ్డి, నోముల కార్తిక్, కొంద్రు పురుషోత్తం, నాయిని సంజీవ్ రెడ్డి, పలుసా శ్రవణ్ గౌడ్, బండారి రణధీర్ రెడ్డి, అర్జున్, కొంతం బాల్ రెడ్డి, సంరెడ్డి జంగారెడ్డి, కొక్కు యాదగిరి, పల్లెల శ్రీనివాస్ రెడ్డి, మాడుగుల బాలకృష్ణ గౌడ్, యంజాల శ్రీనివాస్ రెడ్డి, కోలన్ రవీందర్ రెడ్డి, సామల యూసుఫ్ రెడ్డి, కోమిరిశెట్టి బిక్షపతి, మరగాని విశాల్ గౌడ్, నక్క రవీందర్ గౌడ్, నాగరాజు, దార వెంకటేష్, యటెల్లి శేఖర్ రెడ్డి, సాగర్ సురేష్, నక్క నరేందర్, జ్ఞానేశ్వర్, నర్సింగ్, సురేష్, కొమ్మం శివ, భీం అర్జున్, కొంగల నాగరాజు, మల్లెల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## వివాహిత ఉరివేసుకుని ఆత్మహత్య

చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 6): వివాహిత ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన చేవెళ్ల పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆదివారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.... చేవెళ్ల గ్రామానికి చెందిన పురుషోత్తంరెడ్డికి రెండేళ్ల క్రితం కాళీమందిర్‌కి చెందిన గోవిందగారి తరుణి అలియాస్ యమునా(30)తో వివాహం జరిగింది. శనివారం రాత్రి 11గంటల సమయంలో బెడ్‌రూంలోకి వెళ్లి గడియ పెట్టుకుంది. కుటుంబ సభ్యులు ఎంత పిలిచిన తలుపులు తీయకపోవడంతో తలుపులు పగలగొట్టి లోపలికి వెళ్లి చూడగా తరుణి చున్నితో ప్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. మృతురాలి తల్లి సూర్య పద్మావతి తండ్రి పెంటారెడ్డి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# వెన్నంటే ఉండి వెన్ను పోటు పొడిచిన కాంగ్రెస్ ప్రభుత్వం

- ఫార్మా లేదు అన్న ప్రభుత్వం, బలగాలతో బలవంతపు కంచె
- ఫార్మా రైతులకు అండగా పాదయాత్ర చేస్తాం- సిపిఎం



యాచారం,మేజర్ న్యూస్ (6 ఏప్రిల్ ): ఎన్నికల ముందు కాంగ్రెస్ నాయకులు,కాంగ్రెస్ ప్రభుత్వం ఫార్మా కంపెనీకి వ్యతిరేకంగా పోరాడి, తాము ప్రభుత్వం ఏర్పాటు చేస్తే ఇక ఫార్మా కంపెనీ ఉండదని రైతులకు మాయ మాటలు చెప్పి ప్రభుత్వాన్ని ఏర్పరచుకుని, ఇచ్చిన మాటను గంగలో కలిపి ఫార్మా భూములకు బలవంతపు కంచెలు వేస్తున్నారని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పి అంజయ్య ఆరోపించారు. మేడిపల్లి గ్రామంలో రెవెన్యూ అధికారులు పోలీసు బలగాలతో మోహరించి ఫార్మా భూములకు కంచె వేయడం విషయమై శనివారం సిపిఎం ఆధ్వర్యంలో మేడిపల్లి గ్రామపంచాయతీ ఎదుట నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నిరసనలో పాల్గొన్న సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు అంజయ్య మాట్లాడుతూ... మాయ మాటలు చెప్పి ప్రభుత్వం ఏర్పాటు చేసుకున్న కాంగ్రెస్ రైతులకు అండగా ఉంటామని, రైతే రాజు, రైతు మొనగాడే ముఖ్యమన్న ప్రభుత్వం, ఫార్మా కంపెనీకి రైతుల తరపు వ్యతిరేకంగా పోరాడి నేడు ఆ రైతులకే వెన్నుపోటు పొడుస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం ఫార్మా పేరుతో భూములు లాక్కుంటే, కాంగ్రెస్ ప్రభుత్వం ఆ భూములకు కంచె వేసి కాపు కాస్తుందని, ఫ్యూచర్ సిటీ పేరుతో ఉన్న గ్రామాలను ఖాళీ చేసే పన్నాగం చేస్తుందని, ఫార్మా రైతులను ఆదుకోవాల్సింది పోయి, ఆయుధాలు సంధిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికలకు ముందు స్థానిక ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి కురుమిద్ద మేడిపల్లి ఫార్మాసిటీ బాధిత రైతులకు ఎన్నో మాయమాటలు చెప్పాడని, నేడు ఫ్యూచర్ సిటీ వల్ల మీ బతుకులు బాగుపడతాయని మరో నాటకం మొదలు పెట్టారని అన్నారు. గత ప్రభుత్వంలో ఫార్మాకు భూములు ఇవ్వమని కోర్టుకు ఎక్కిన రైతులకు కోర్టు తీర్పు అనుకూలంగా ఉండి, కోర్టులో కేసు స్టే ఉన్నప్పుడు ప్రభుత్వం స్టేవున్న రైతుల భూముల పైకి ఎలా వెళ్తుందని ప్రశ్నించారు. మేడిపల్లిలో బలవంతపు కంచె పనులు నిలిపివేయకపోతే సిపిఎం పార్టీ తరపున పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని, ఫార్మాసిటీ భూ బాధితులకు అండగా గ్రామ గ్రామాన పాదయాత్ర నిర్వహిస్తామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు ఏ జంగయ్య, మండల కమిటీ సభ్యులు జాంగిర్, ఏ యాదయ్య, భూషణ్, పెంటయ్య, ఫార్మా ఉద్యమ నాయకులు జి యాదయ్య, ఏ శ్రీకాంత్, రాజు, జె యాదయ్య, జి శ్రీకాంత్, ఏం యాదయ్య, బి రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి 45 వ అవిర్భవా దినోత్సవ సందర్భంగా బిజెపి జెండా ఆవిష్కరణ




జిల్లేడు– చౌదరి గూడెం. మేజర్ న్యూస్.(. ఏప్రిల్. 7): మండల పరిధిలోని పెద్ద ఎలికిచెర్ల లో ఆదివారం నాడు గ్రామ అధ్యక్షుడు మిద్దెల రాఘవేందర్ గౌడ్ బిజెపి 45 వ అవిర్భావ దినోత్సవము సందర్భముగా జెండా ను ఎగుర వేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు కమ్మరి భూపాల చారి పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ మన దేశంలో నే అత్యధిక సభ్యత్వం కలిగిన ఏకైక పార్టీ బిజెపి ఏ అని భూపాల చారి అన్నారు. ప్రస్తుతం నరేంద్ర మోడీ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాల ను అందిస్తున్నా రని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నర్సింహులు. సత్యం. నరేష్. శ్రీను. రాంచెందర్. భీం రా . మల్లేష్. నారాయణ. అంజి. తదితరులు

## జగ్జీవన్ రామ్, బాబా సాహెబ్ అంబేద్కర్ అడుగు జాడల్లో నడవాలి : పిట్టల బ్రదర్స్

మల్కాజిగిరి, మేజర్ న్యూస్: సామాజిక సమానత్వం కోసం జీవిత కాలం పోరాడిన ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్, డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ వంటి మహా నీయుల అడుగు జాడల్లో నేటి యువత నడవాలని కాంగ్రెస్ నేతలు పిట్టల శ్రీనివాస్, పిట్టల నాగరాజులు అన్నారు. శనివారం బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా వినాయక్ నగర్ 137 డివిజన్ పరిధిలోని డాక్టర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్ర హాలకు వారు, కాంగ్రెస్ నాయకులతో కలిసి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పిట్టల బ్రదర్స్ మాట్లాడుతూ...మాజీ ఉప ప్రధాని బాబు జగజ్జీవన్ రాం దళితులు, ఇతర వర్గాలు కోసం పార్లమెంట్ లో కృషి చేసి చరిత్రలో నిలిచి పోయారన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి డాక్టర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ ఎంతో కృషి చేశారని, వారిని స్మరించుకోవడం, వారి ఆశయాలను

ఆచరణలో కొనసాగించడమే మనం వారికి ఇచ్చే నిజమైన ఘన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాండు రంగాచారి, బాలాజీ నేత, మధు, అనిల్ వంశీ, సందీప్, నరేందర్, కృష్ణ, అర్వ రాజు, చంద్ర కాంత్, సూర్యప్రతాప్, పీఎన్ఆర్ గ్రూప్ సభ్యులు పాల్గొన్నారు.

## తుర్కయంజాల్ లో ఘనంగా సీతారాముల కళ్యాణ మహొత్సవం



తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( ఏప్రిల్ 06) : శ్రీరామ నవమిని పురస్కరించుకొని తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని సూరజ్ నగర్, జనచైతన్య కాలనీ లో సీతారాముల కళ్యాణ మహొత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ వైస్ చైర్మన్, డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కుంట గోపాల్ రెడ్డి, జొన్నాడ సుదర్శన్ రెడ్డి,ఆర్ల కిష్ణ,శ్రీనివాస్ రెడ్డి పూజారి శశి తదితరులు పాల్గొన్నారు.

## సీతారాముల కళ్యాణం లో పాల్గొన్న పామేన బీమ్ భారత్



షాబాద్ మేజర్ న్యూస్ ( ఏప్రిల్ 06 ) :షాబాద్ మండల కేంద్రంలోని కొమర బండ గ్రామంలో శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం షాబాద్ పట్టణంలోనీ శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానంలో శ్రీ సీతారాముల వారి కళ్యాణ మహొత్సవం లో పాల్గొన్నారు. సర్దార్ నగర్ గ్రామంలో శ్రీ కోదండ రామ ఆంజనేయ స్వామి దేవస్థానము లో శ్రీ సీతారాముల కల్యాణ మహొత్సవంలో పాల్గొన్నారు. సీతరామపురం గ్రామంలో రామాయలం దేవస్థానంలో ఘనంగా జరుగుతున్న రాముల వారి కళ్యాణా మహొత్సవం లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్ రెడ్డి , టీ పి సి సి కార్యదర్శులు రామ్ రెడ్డి , జిల్లా జనరల్ సెక్రటరీ భార్గవ్ రామ్ , మండల వర్కింగ్ ప్రెసిడెంట్లు నరసింహులు, చెన్నయ్య, మాజీ సర్పంచ్ బర్ల యాదయ్య , సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ నర్సింలు , ,మేడి బావి బాలకృష్ణారెడ్డి యువజన కాంగ్రెస్ చేవెళ్ల నియోజకవర్గం ప్రధాన కార్యదర్శిమండల అధ్యక్షులు సురేందర్ , మన్మర్రి మాజీ సర్పంచ్ సత్యం , సీనియర్ నాయకులు పీ రంపల్లి యాదయ్య సీనియర్ నాయకులు తొంట రామ్ చందర్ , అంతరం మాజీ సర్పంచ్ బుచ్చన్న , వార్డ్ మెంబర్ రాములు , దర్శన్ , నందు , వెను , కిరణ్ , చేవెళ్ళ మహిళా కాంగ్రెస్ ఏ బ్లాక్ వైస్ ప్రెసిడెంట్ అశ్విని , , బోడం పాడు గ్రామ అధ్యక్షులు నవీన్ , సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ఘనంగా సీతారాముల కల్యాణం

మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మౌలాలి డివిజ న్ పరిధిలోని హనుమాన్ నగర్ లో శ్రీ రామ నవమి వేడుకలు భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా శ్రీ సీతారా ముల దైవ కల్యాణం కన్నుల పండువగా నిర్వహించారు.కల్యాణ వేడుక ప్రాంగణమం తా సీతారాముల నామస్మరణతో మార్మోగిం ది. ఈ కార్యక్రమానికి మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, నాయకులు, స్థానికులు, భక్తులు పెద్ద సంఖ్యలో హజరై స్వామి వారి కల్యాణాన్ని తిలకించి, తీర్థ ప్రసాదాలు స్వీక రించారు. ఈ వేడుకలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మోనార్ భాగ్యనంద్ రావు , ఉష శ్రీ, ఆదినారాయణ ముదిరాజ్,సంతోష్ గుప్తా, వంశీ ముదిరాజ్, గౌలీకర్ శైలేంధర్ తదితరు లు పాల్గొన్నారు.వసంతపురి కాలనీలో...ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని వసం తపురి కాలనీలో శ్రీరామనవమి సందర్భంగా ప్రత్యేక పూజలు జరిగాయి. సీతారాముల కల్యాణం అనంతరం నిర్వాహకులు, భక్తుల కు పెద్ద ఎత్తున అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో సుధాకర్ రెడ్డి,సోమయాజులు, వెంకటేష్, గోపీ,నరేష్,లక్ష్మణ్,రాజు,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ పంపిణీ కేంద్రానిది, పేరు రాష్ట్ర ప్రభుత్వానిది

### రేషన్ కార్డులలో కేంద్ర ప్రభుత్వ చిహ్నం ఉండాలి- ఎన్ రమేష్



యాచారం,మేజర్ న్యూస్ (6 ఏప్రిల్): తెల్ల రేషన్ కార్డు పేరుతో రేషన్ సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని కాంగ్రెస్ ప్రభుత్వం, కాంగ్రెస్ నాయకులు నానా హంగామాలు చేస్తున్నారని, వారి ఇంటి నుంచే ప్రజలకు రేషన్ ఇస్తున్నామనే చందంగా ఫోటో పోజులు కొడుతున్నారని యాచారం మండలం బిజెపి నాయకులు నారిమల్ల రమేష్ ఆరోపించారు. శనివారం మేజర్ న్యూస్ తో మాట్లాడిన బిజెపి నాయకులు నారిమల్ల రమేష్, కేంద్ర ప్రభుత్వం రేషన్ బియ్యం కోసం కరోనా నుంచి నిధులు సమకూరుస్తుందని, కేవలం రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు బియ్యాన్ని అందజేసే మేమే బియ్యాన్ని ఇస్తున్నామని చెప్పుకుంటున్నారని, 90 శాతం కేంద్ర ప్రభుత్వం నిధులు అందిస్తేనే ఈనాడు రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు రేషన్ బియ్యం అందిస్తుందని తెలిపారు. కేవలం రేషన్ బియ్యం అందించినందుకే కాంగ్రెస్ ప్రభుత్వం వారి ఫోటోలను రేషన్ కార్డులపై వేసుకుంటే, నిధులిచ్చి, ప్రజలకు బియ్యం అందించిన కేంద్ర ప్రభుత్వం చిహ్నం రేషన్ కార్డులపై లేకపోవడం ఏంటని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రేషన్ కార్డుల పై కేంద్ర ప్రభుత్వ చిహ్నం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

## సీతారాముల కళ్యాణంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



కందుకూరు, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 06):కేంద్ర మంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు గంగాపురం కిషన్ రెడ్డి సీతారామచంద్రస్వామి వారి కళ్యాణ మహొత్సవంలో పాల్గొన్నారు. శ్రీరామనవమి పురస్కరించుకొని ఆదివారం మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం తిమ్మాపూర్ గ్రామంలోని శ్రీ కోదండ రామాలయ ప్రాంగణంలో నిర్వహించినటువంటి శ్రీ సీతారామచంద్రస్వామి వారి కళ్యాణ మహొత్సవంలో కిషన్ రెడ్డి కుటుంబ సభ్యులతో హాజరై స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి గారు కోదండ రామాలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షులు రాజ్ భూపాల్ గౌడ్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు రాష్ట్ర అధికార ప్రతినిధి గంగాపురం వెంకట్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు ప్రతాప్, అమరేందర్ రెడ్డి, గంగాపురం రాజేందర్ రెడ్డి, బిక్షపతి, మాజీ ఎంపీపీ మంద జ్యోతి పాండు, మండల పార్టీ అధ్యక్షులు నిమ్మ అంజిరెడ్డి, మాదారం రమేష్ గౌడ్, ఢిల్లీ వెంకటేష్ ముదిరాజ్, అశోక్ రెడ్డి, రాము, బీజేవైఎం నాయకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా...శ్రీరామనవమి

మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని సర్దార్ పటేల్ నగర్ సాయిబాబా దేవాలయంలో ఆదివారం శ్రీరామనవమి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా నిర్వహించిన సీతారాముల కల్యాణానికి మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ ఉరపల్లి శ్రవణ్ కుమార్ హజరై స్వామి వారి ఆశీస్సులు పొందారు.

### సీతారామ కళ్యాణంలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ ఏనుగుల అనిల్ కుమార్ దంపతులు

బాలాపూర్ మేజర్ న్యూస్( ఏప్రిల్ 06):16వ డివిజన్ తిరుమల నగర్ కాలనీ హరి హర క్షేత్రంలో జరిగిన సీతారామ కళ్యాణం కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ అనిల్ కుమార్ యాదవ్ దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జిల్లెల్ గూడ 16వ డివిజన్ తిరుమల నగర్ కాలనీ హరిహర క్షేత్రంలో జరిగిన శ్రీరామనవమి పురస్కరించుకొని సీతారామ కళ్యాణ ను అంగరంగ వైభవంగా జరుపుకున్నారు.